# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 11 మే 2024

సంపుటి: 14, సంచిక: 36, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జైలు నుండి... కేజ్రీవాల్ విడుదల

**లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్**

**జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన**

**ఇదే కేసులో కవితకు దక్కని ఊరట**



**న్యూఢిల్లీ మే 10(నిఘా న్యూస్):** లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ ఒకటి వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట *మిగతా2లో..*

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్‌రావు అరెస్టుకు వారెంట్

02





# కాంగ్రెస్... హిందుత్వ వ్యతిరేకి

**డిజిటల్ స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్**

**వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ సిద్ధాంతం**

**సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం**

**కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి**

**సంపదను లాక్కునేవారు కావాలా పెంచేవారు కావాలా**

**ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోడీ**




**హైదరాబాద్ మే 10(నిఘా న్యూస్):** నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క ఇప్పడొక లెక్క అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై *మిగతా2లో..*



## నేటితో ఎన్నికల ప్రచారం సమాప్తం

**తుది అంకానికి చేరుకున్న ఎన్నికల రణం**

**కాంగ్రెస్, బిజెపి అగ్రనేతల రాకతో వేడెక్కిన వాతావరణం**

**ఓవైపు ప్రధాని మోడీ మరోవైపు ఖర్గే ప్రచారం**



*హైదరాబాద్ మే 10(నిఘా న్యూస్)* లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరింది. శనివారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. జాతీయ స్థాయి అగ్రనేతలకు తెలంగాణ కేరాఫ్ గా మారింది. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడీ నారాయణపేట, హైదరాబాద్ బహిరంగ సభల్లో మాట్లాడారు. మల్లికార్జున ఖర్గే భువనగిరిలో భాగంగా నకిరేకల్‌లో నిర్వహించే సభలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుల్బర్గా నుంచి నారాయణ పేట చేరుకొని అక్కడ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ప్రచారం *మిగతా2లో..*

## రేవణ్ణ కేసులో... ఎదురు తిరిగిన ఫిర్యాదు చేసిన మహిళ

**బెదిరిస్తేనే ఫిర్యాదు చేశానని వాంగ్మూలం**



*బెంగళూరు మే 10(నిఘా న్యూస్):* హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతరకర వీడియోల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై నమోదైన లైంగిక దౌర్జన్యాల కేసులో ఫిర్యాదు చేసిన ఓ మహిళ మాట మార్చింది. పోలీసుల *మిగతా2లో..*



## ఛత్తీస్‌గఢ్‌లో... 12 మంది మావోయిస్టులు మృతి

*రాయ్‌పూర్ మే 10(నిఘా న్యూస్):* ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు శుక్రవారం యాంటీనక్సల్స్ *మిగతా2లో..*

## మోసానికి చంద్రబాబు ఆదర్శం

**బాబును నమ్మితే పథకాలు మాయం**

**నన్ను నమ్మితే మళ్లీ పథకాలకు మోక్షం : జగన్**



*మంగళగిరి మే 10(నిఘా న్యూస్):* సాధ్యంకాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారు. కానీ, మేం 99 శాతం హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక విశ్వసనీయత తీసుకొచ్చాం. ఇప్పుడు కూడా మేనిఫెస్టో ఆధారంగానే ఎన్నికల్లో ఓటేయమని అడుగుతున్నాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో *మిగతా2లో..*

# డీకే కాదు... కేడి అరుణ



**దొంగ సారాయి, కల్తీ కల్లు, కమీషన్లు తీసుకున్న డీకే అరుణ**

**ఉమ్మడి పాలనకన్నా కెసిఆర్ ద్రోహమే ఎక్కువ**

**పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టిన ఘనుడు**

**ఎంపిగా ఎన్నుకుంటే ద్రోహం చేసి పోయాడు**

**షాద్‌నగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి మే 10(నిఘా న్యూస్):** తెలంగాణను ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ ఎక్కువ ద్రోహం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కెసిఆర్ పాలనలో కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 2009లో పాలమూరు బిడ్డలు కేసీఆర్ ను గెలిపిస్తే పార్లమెంటుకు పోయిండు.తెలంగాణ వచ్చినంక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిండు.ఉమ్మడి పాలకులకంటే కేసీఆర్.. తెలంగాణ ప్రజలకు ఎక్కువ ద్రోహం చేసిండని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ ప్రాజెక్టులు ఎక్కడివి అక్కడే పూర్తి కాకుండా ఉన్నాయన్నారు. పాలమూరు వలస బిడ్డల బతుకు ల్లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను ప్రజల ఆశీర్వాదం తోటి ముఖ్యమంత్రిని అయ్యా..తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యతను మీబిడ్డగా తీసుకున్నా అని ప్రజలనుద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత డీ కే అరుణపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. డీకే అరుణను జెడ్పీటీసీ నుంచి మంత్రి స్థాయికి *మిగతా2లో..*

## బైబిల్ మీద ప్రమాణం చేద్దాం రండి

**నాకు ధన దాహం పదవీ కాంక్ష ఉంటే మీరు ఈ స్థాయికి చేరుకోగలరా**



**వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ఇదా మీ అభిమానం**

**సోషల్ మీడియా వేదికగా చెల్లి పైనే దుష్ప్రచారం**

**మీడియా సమావేశంలో షర్మిల కన్నీరు**

కడప మే10(నిఘా న్యూస్): నేను ఏనాడైనా పదవి కోసం విరీ వద్ద చేయా చాచానా.. డబ్బులు కోసం అడిగానా అంటూ తాను అడిగిన ప్రశ్నలకు *మిగతా2లో..*

## దేశ సంపదను... మిత్రులకు పంచి పెట్టిన మోడీ

**దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం**

**నల్లగొండ ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**



*నల్గొండ మే10 (నిఘా న్యూస్):* దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే *మిగతా2లో..*

## ప్రజల భూములు... కొట్టేయడానికి సిద్ధమైన జగన్

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ దుర్మార్గమైనది**

**చంద్రబాబు వర్షంలోనూ ప్రచారం**



**ఏలూరు/గన్నవరం మే10(నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడడంతో టిడిపి అధినేత చంద్రబాబు ప్రచారం ఉధృతం చేశారు. పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలతో ప్రచారం చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రఘురామకృష్ణ రాజును హింసించారన్నారు. ఎన్నికల ప్రచారంలో *మిగతా2లో..*



## కాంగ్రెస్‌లోనే ఉన్న చిరంజీవి..!

**మీడియా ప్రశ్నలకు మౌనమే సమాధానం**

**పిఠాపురంలో ప్రచారానికి వెళ్లడం లేదు**

**ఎన్టీఆర్‌కు కూడా భారతరత్న రావాలి**

**మీడియాతో నటుడు చిరంజీవి**

*హైదరాబాద్ మే 10(నిఘా న్యూస్):* ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. ఎన్నికలకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉన్న క్రమంలో నేతలంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రమంతా నెలకొన్న రాజకీయ వేడి ఒక ఎత్తైతే, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం *మిగతా2లో..*

## అక్రమ ఇసుకపై సుప్రీం ఆగ్రహం

**ప్రభుత్వ వివరణ కాగితాలకే పరిమితం అయ్యిందని వెల్లడి**

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళాలని అధికారులకు హుకూం**



**న్యూఢిల్లీ మే 10(నిఘా న్యూస్):** ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే *మిగతా2లో..*

## జైలు నుండి... కేజ్రీవాల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజీవ్రాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజీవ్రాల్ జూన్ ఐదు వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజీవ్రాల్ అరెస్ట్ అయిన 50 రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.

## డీకే కాదు... కేడి అరుణ

(మొదటిపేజీ తరువాయి)

ఎదిగేలా చేసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇయ్యాల డీకే అరుణను ప్రజలు గుర్తు పడుతున్నారంటే అది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ అన్నారు. నమ్మిన పార్టీని, మోసిన కార్యకర్తలకు అన్యాయం చేసి డీకే అరుణ శత్రువు పక్కన చేరిందన్నారు. కాంగ్రెస్ ను ఓడిస్తా రేవంత్ రెడ్డిని పడగొడ్తానని సవాల్ చేస్తుందన్నారు. 70 యేళ్ల తర్వాత పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే.. డీకే అరుణ బొడ్డు కత్తి పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా అంటే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. నేడు పాలమూరు జిల్లాలో పర్యటించిన మోదీ పాలమూరు %-% రంగారెడ్డికి జాతీయ హోదా గురించి మాట్లాడక పోవడం బాధాకరమని చెప్పారు.తాము అధికారంలోకి వచ్చి 100రోజుల్లో ఎలా దోచుకున్నామో మోదీ చెప్పాలని ప్రశ్నించారు. దొంగ సారాయి, కల్తీ కల్లు, కవిరీషన్లు తీసుకున్న డీకే అరుణను ఆయన పక్కన కూర్చోబెట్టుకుని తమ గురించి మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారని నిలదీశారు. తన జిల్లాకు వచ్చి తన గురించి మాట్లాడి తననే అవమానిస్తావా అని మండిపడ్డారు. జిల్లాలో డీకే అరుణ చరిత్ర ఏంటో తన చరిత్ర ఏంటో ప్రజలను అడిగితే తెలుస్తుందని అన్నారు. ఆమె కుటుంబం అంటే కేడీ కుటుంబం అని తెలుసుకొని మాట్లాడాలన్నారు. తులసివనం లాంటి పాలమూరులో గంజాయి మొక్కలు వచ్చాయని ఆరోపించారు. దొంగలు ఎవరో గుర్తు పెట్టి వారిని బొంద పెడుతామని హెచ్చరించారు. ఓడిరచం అనే తమ విరీద కోపంతో కేసీఆర్ బీజేపీతో వెళ్తున్నాడు కానీ అది మొదటికే మోసం అని తెలుసుకోలని హితవు పలికారు. మతాల మధ్య సామరస్యం తెచ్చి ఒకరికొకరు కలిసి ఉండడంతో అభివృద్ధి సాధ్యమని వివరించారు. దేవుడి పేరు విరీద భిక్షం ఎత్తుకొని గెలవాలని బీజేపీ అనుకుంటుందని విమర్శించారు. ఈ ఎన్నికలు పాలమూరు పౌరుషానికి ఢిల్లీ సుల్తాన్‌లకు మధ్య పోటీ అని తెలిపారు. కారు కారానాకి పోయింది అని బస్సులో పిట్టలదొర బయలుదేరారని ఎద్దేవా చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పవిత్ర జహంగీర్ పీర్ దర్గా సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. ఈ ఎన్నికల్లో వంశీచందంంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వంశీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## మోసానికి చంద్రబాబు ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన ప్రసంగించారు. 'మంగళగిరి సిద్ధమేనా? దేవుడి దయతో వాతావరణం కాస్త చల్లగా ఉంది. విరీ చిక్కటి చిరునవ్వుల నడుమ, ఇందరి ప్రేమానురాగాలు, ఇందరి ఆప్యాయతలు, ఇందరి ఆప్యాయతల నడుమ విరీ అందరికి కూడా.. నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకి, నా ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ .. విరీ బిడ్డ విరీ జగన్ రెండు చేతులు జోడించి, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల విరీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హావిరీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అందరికీ ఈ విషయాలు చెబుతూ నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు.

## దేశ సంపదను... మిత్రులకు పంచి పెట్టిన మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హావిరీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హావిరీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హావిరీ ఇచ్చారు. స్వాతంత్ర్యం కోసం వారింట్లో ఎవరూ ప్రాణ త్యాగం చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుల త్యాగం చేశారని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ఎన్నికల ప్రచారం సమాప్తం

(మొదటిపేజీ తరువాయి)

చేసారు. గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్ నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసందే. భువనగిరి సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. సరూర్ నగర్ సభ అనంతరం రాహుల్ గాంధీ సిటీ బస్సు ఎక్కి ఉచిత ప్రయాణంపై మహిళలతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. దాదాపు సగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బీజేపీ ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజార్టీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రల చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. సిద్దిపేటలో సభతో కేసీఆర్ బస్సు యాత్రలు ముగియనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జనజాతర సభలకు హాజరవుతూ బీజేపీని లక్ష్యం చేసుకొని విమర్శలు చేస్తున్నారు. శుక్రవరాం పాలమూరు సభలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చిందేవిరీ లేదని చెబుతున్నారు. గాడిద గుడ్డును ప్రతి సభలో ప్రదర్శిస్తూ బీజేపీ ఏవిరీ ఇవ్వలేదన్న మెస్సేజ్ ఇస్తున్నారు. లోక్ సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందనే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చారు.

# కాంగ్రెస్... హిందుత్వ వ్యతిరేకి

(మొదటిపేజీ తరువాయి)

స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకు పడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్



ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్దాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్దాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏవిరీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్ ఇచ్చిందెవరు ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు పసుపు బోర్డు ఇచ్చిందెవరు గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ? భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. అంతేకాదు, ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు, ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు. ఈ భారతదేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు. భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన, ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియా మదర్ ఆఫ్ డెమోక్రసీ, భారతదేశం ఆలోచన అంటే.. అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది. అంతేకాదు, అటు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ హావిరీలు మరిచి. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పే సమయం దగ్గరకు వచ్చిందన్నారు. వారసత్వ రాజకీయాలే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. గతంలో బాంబు పేలుళ్లు జరిగేవి.. ఇప్పుడు జరుగుతున్నాయా? అన్ని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చే పేళ్లు ఆగిపోయాయి. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే అన్నారు. విరీ సంపదను లాక్కునేవారు కావాలా సంపదను పెంచేవారు కావాలా తేల్చుకోవాలని మోదీ సూచించారు. ఈ సభా వేదికపై కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఊబిలో బిజెపి

**ఏఐటీయూసీ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం**



**భువనగిరి మే 10(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అవినీతి ఊబిలో కూరుకుపోయిన బిజెపిని ఓడించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వద్ద ఏఐటియూసి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ముద్రించిన అవినీతి ఊబిలో కూరుకుపోయిన బిజెపి కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలకు సంబంధించిన బుక్లెట్లను కుంభం అనిల్ కుమార్ రెడ్డి సిపిఐ ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా దళితులపైన, ఆదివాసీల పైన, మహిళల పైన, మైనారిటీ లపైన దాడులు, హింస పెరిగిపోయాయని, లౌకిక,ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని బీజేపీ అమలు చేస్తున్నారని,రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదని, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేస్తున్నదని,ఒక్క మాటలో చెప్పాలంటే

పార్లమెంటరీ ఫాసిజాన్ని దేశంలో అమలు చేస్తున్నదని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా తయారు చేసారని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసారని,4 లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మిక, కర్షక హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధికా మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, నాయకులు సల్వాద్రి రవీందర్,సుద్దాల సాయి కుమార్, చొప్పరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూములు... కొట్టేయడానికి సిద్ధమైన జగన్

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా ఉండిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రాన్ని పాలించేది అహంకారి, దోపిడీదారు, సైకో. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్. మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేశారు. సీఎంగా ఉన్నప్పుడు ఇసుకను ఉచితంగా ఇచ్చాను. ప్రజల భూములు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారు. విరీ ఆస్తులపై కన్నేశారు. వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు. దీనికి విరీరు అంగీకరిస్తారా ఆమోదయోగ్యమేనా భూమి విరీది. దానిపై పెత్తనం జలగ జగన్ మోహన్‌రెడ్డిది. అధికారంలోకి రాగానే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్త కాలిస్తాం. ఈ ఎన్నికల్లో ఫ్యానుకు, వైకాపాకు ఉరేయాలి. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయని జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు' అని చంద్రబాబు అన్నారు. పోలింగ్ రోజున వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏలూరులో జరిగిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగిస్తూ విరీ భూమిపై జగన్ పెత్తనమేంటని నిలదీశారు. వైకాపా ప్రభుత్వ అవినీతి, దోపిడీకి ముగింపు పలకాలని కోరారు. ' రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు ఇంకా 3 రోజులే ఉంది. అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. గెలుపే ధ్యేయంగా కూటమి కార్యకర్తలు పని చేయాలి. సైకోను సాగనంపడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రజల జీవితాలు మారాలన్నా, రైతులకు సాగు నీరు అందాలన్నా, గిట్టుబాటు ధర రావాలన్నా, పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా, రాష్ట్రం నుంచి 'జె బ్రాండ్'లు పూర్తిగా పోవాలన్నా, కరెంట్ ఛార్జీల మోత తప్పాలన్నా అందరూ ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి ' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాడేపల్లిలో పెద్ద సైకో గన్నవరంలో పిల్ల సైకో ఉన్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. కృష్ణా జిల్లా గన్నవరంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో వర్షంలో తడుస్తూనే చంద్రబాబు ప్రసంగించారు. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తామని హెచ్చరించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట 9 సార్లు ఎన్నికలు జరిగితే ఇండిపెండెంట్‌తో కలిపి 8 సార్లు తెదేపా విజయం సాధించిందన్నారు. అమెరికాలో పనిచేసిన వ్యక్తి యార్లగడ్డ వెంకట్రావు, ప్రజలకు సేవ చేసేందుకే ఆయన గన్నవరం నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నవరత్నాల పేరుతో జగన్ మోసం చేశారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫొటో ఎందుకు? కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తా. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తాం. వైకాపా రెండోసారి అధికారంలోకి వస్తే విరీ భూమి విరీది కాదు. భూములు అమ్మాలన్నా కొన్నాలన్నా జగన్ అనుమతి తీసుకోవాల్సిందే. ఆస్తులు కొట్టేయడానికి కొత్త మార్గం ఎంచుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులను టైటిల్ రిజిస్ట్రేషన్‌కు పెట్టారా.. లేదా విరీ ఆస్తులకు భద్రత కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ప్రజాగళం వేదికగా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. రేపు వైసీపీ అభ్యర్థులు పంచే డబ్బును ప్రజాచైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిపాజిట్లు కూడా రాకుండా వైసీపీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఎగిరెగిరి పడుతున్న పిల్ల సైకో వంశీ తోక కత్తిరిస్తానని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. గన్నవరంలో పడుతున్న వర్షం.. ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి శుభ సూచికమని అన్నారు. భారీ వర్షంలోనూ స్ఫూర్తి చాటిన గన్నవరం ప్రజాభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## కాంగ్రెస్‌లోనే ఉన్న చిరంజీవి..!

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో రాజకీయ వేడి మరో రేంజ్ లో ఉంది. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన పవన్, ఈసారి ఎలా అయినా గెలిచి తీరాలన్న కసితో ఉన్నారు. పవన్ కళ్యాణ్ కు మెగా ఫ్యామిలీ నుండి మాత్రమే కాకుండా టాలీవుడ్ నుండి పెద్ద పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. ఇప్పటికే వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్ వంటి మెగా హీరోలు పిఠాపురంలో పవన్ తరఫున ప్రచారం నిర్వహించగా చిరంజీవి కూడా పవన్ మద్దతుగా వీడియో రిలీజ్ చేశారు. మరో పక్క, అల్లు అర్జున్, నాని వంటి హీరోల కూడా మద్దతు తెలిపారు. ప్రచారానికి చివరి రోజైన 11న చిరంజీవి పిఠాపురంలో ప్రచారం నిర్వహించ నున్నారనే గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో ప్రచారం అంటూ వస్తున్న వార్తలపై చిరంజీవి స్పందించారు. 11న పిఠాపురం వెళ్లట్లేదని,పవన్ కళ్యాణ్ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొనట్లేదని చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తన తరఫున ప్రచారం చేయమని కోరలేదని అన్నారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉన్నానని అన్నారు. ఎంజీఆర్ కు భారతరత్న వచ్చినప్పుడు ఎన్టీఆర్ కూడా రావటం సముచితం అన్నారు. గురువారం దిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న సంగతి తెలిసిందే. దిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన విరీడియాతో మాట్లాడారు. నేను రాజకీయాలకు అతీతంగా ఉండాలనుకుంటున్నా. పిఠాపురానికి నేను వెళ్లడం లేదు. విరీడియాలో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. అలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఆ విషయంలో తనకు మద్దతుగా ఉన్నానని చెప్పేందుకు వీడియో విడుదల చేశాను. మా తమ్ముడు రాజకీయంగా ఎదగాలని మా కుటుంబ సభ్యులందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం. ప్రభుత్వ తరపు నుంచి చేస్తే అది త్వరగా సాకార మవుతుంది. ఎంజీఆర్‌కి వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు రావడం సముచితం. ఆనందదాయకం అని అన్నారు. ప్రస్తుతం విరీరు కాంగ్రెస్‌లోనే ఉన్నారు కదా అని ప్రశ్నించగా, సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వెళ్లిపోయారు. 45 సంవత్సరాల సుదీర్ఘ సేవను గుర్తించి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డ్ ఇచ్చిందని, తన కృషి , సేవతో పాటు తన అభిమానులు, ప్రేక్షకులు, దర్శక నిర్మాతలు టెక్నిషియన్స్‌కు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. పద్మవిభూషణ్ అవార్డు వెనుక తన ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్‌రావు అరెస్టుకు వారెంట్

**హైదరాబాద్ మే 10 (నిఘా న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## అక్రమ ఇసుకపై సుప్రీం ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించినందున తవ్వకాలు నిలిపివేశారా లేదా అనేది తనిఖీ చేయాలని సూచించింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. విరీ చర్యలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయని క్షేత్రస్థాయిలో కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలను ఉపయోగించ వద్దని గత నెల 29న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత కూడా తవ్వకాలు జరిగాయంటూ తేదీ, సమయం, ఇసుక రవాణా చేస్తున్న వాహనాల ఫొటోలను ఎన్జీవో నేత నాగేంద్రకుమార్ అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి జగన్ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని రాష్ట్ర సర్కార్‌కు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది.

## బైబిల్ మీద ప్రమాణం చేద్దాం రండి

(మొదటిపేజీ తరువాయి)

సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల డిమాండ్ చేశారు. తననపై ఎందుకీ దుష్ప్రచారం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటతడి పెట్టుకున్నారు. 'రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారు. నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది జగనన్న కాదా? జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమన్నది విరీరు కాదా? నా భర్త, పిల్లల్ని వదిలేసి వేల కిలెవిరీటర్ల మేర పాదయాత్ర చేశా. విరీ భవిష్యత్ కోసం నా కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదు. పాదయాత్ర సమయంలో వైకాపా అంతా నా చుట్టే తిరిగింది. నాకే రాజకీయ కాంక్ష ఉంటే వైకాపాను నేను హైజాక్ చేసేదాన్ని కాదా? విరీ నుంచి పైసా సాయం కోరినట్టయినా నిరూపించగలరా విరీరు వైఎస్ఆర్ కొడుకునని ఎందుకు మర్చిపోతున్నారు ప్రపంచంలో రాజకీయ విబేధాలు ఉన్నవాళ్లు చాలా మంది ఒకే కుటుంబంలో ఉన్నారు. వేర్వేరు పార్టీలో ఉండి ఒకే కుటుంబంలో కొనసాగుతున్నవారు చాలా మంది ఉన్నారు' అని షర్మిల ఇటీవల జగన్ ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో... 12 మంది మావోయిస్టులు మృతి



(మొదటిపేజీ తరువాయి)

ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలోనే ఇరుపక్షాల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలం నుంచి అయిదుగురి మృత దేహాలను స్వాధీనం చేసుకున్నామని, భద్రత సిబ్బంది సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. స్థానికంగా గాలింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇదిలాఉండగా, గత నెల 16న కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద ఎదురు కాల్పుల ఘటన ఇది. అనంతరం ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. గత కొన్ని నెలలుగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది.ఏప్రిల్ 16న రాష్ట్రంలోని కంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులు చనిపోయారు. లొంగి పోవాలని, పునరావాసం కల్పిస్తమని ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తితో కొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు.

## రేవణ్ణ కేసులో...ఎదురు తిరిగిన ఫిర్యాదు చేసిన మహిళ

(మొదటిపేజీ తరువాయి)

ముసుగులో వచ్చిన కొందరు వ్యక్తులు తనను బెదిరించి తప్పుడు కేసు పెట్టేలా ఒత్తిడి చేశారని సదరు మహిళ వెల్లడించిందని జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పందించారు. పత్యేక దర్యాప్తు బృందాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. సిట్ అధికారులు ఆ మహిళలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వాంగ్మూలాలు ఇవ్వకపోతే వ్యభిచారం కేసు నమోదు చేస్తామని భయపెట్టినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. 'కిడ్నాప్‌నకు గురైన మహిళను విరీరు ఎక్కడ ఉంచారు. ఆమెను ఎందుకు కోర్టులో ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. కుమారస్వామి చేసిన ఆరోపణలపై కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర స్పందించారు. జేడీఎస్ నేతలు చేసే అన్ని ఆరోపణలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. సిట్ దర్యాప్తు నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసుకు సంబంధించి అక్కడి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హాసనకు చెందిన జేడీఎస్ మహిళా కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రజ్వల్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. వీటితోపాటు అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించి అభ్యంతరకర ఫొటోలు తీయడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ప్రజ్వల్ విదేశాలకు పారిపోయారు. అతడిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించిన సంగతి తెలిసిందే. వారికి తెలియకుండా నిందితుడు దేశం విడిచి పారిపోయే అవకాశం లేదన్నారు. ఈ క్రమంలో అతడి దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని చెప్పారు.

## తిలక్ నగర్ లో కాంగ్రెస్ ప్రచారం



**నల్లకుంట, మే 10 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతు పలుకుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుక్రవారం నల్లకుంట డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అజయ్ కుమార్ లా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, యూనివర్సిటీ విద్యార్థులు డివిజన్ లోని తిలక్ నగర్, గాంధీ బొమ్మ, న్యూ నల్లకుంట, లింగాల గడ్డ, బాయమ్మ గల్లీ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిబి శ్యామ్ రావు మాట్లాడుతూ సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, విజిత రెడ్డి, రాఘవేంద్రరావు, శరత్ ముదిరాజ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో కార్పొరేటర్ కళ్లెం ప్రచారం



**హయత్ నగర్, మే 10 (నిఘా న్యూస్):** గెలుపే ధ్యేయంగా ప్రచార హోరు పెంచిన తెలంగాణ భారతీయ జనతా పార్టీ. మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో హయత్ నగర్ డివిజన్ భాజాపా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ పాత గ్రామంలో (హన్మగల్) గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. శాంతి వనం టౌన్షిప్ కాస్ బాగ్ పోచమ్మ బస్తీ గాంధీ బొమ్మ విధి పోచమ్మ బస్తీ గుడాల బస్తీ మొదలు అనుమగల్ సాయి కాలనీ అయ్యప్ప కాలనీ ఉషోదయ కాలనీ నక్క బస్తీ వివిధ బస్తీలలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ దేశం సురక్షితంగా ఉండాలంటే మరోసారి కేంద్రంలో తప్పకుండా నరేంద్ర మోడీ నాయకత్వాన బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు. భాజాపా అభ్యర్థి ఈటల రాజేందర్ నిఖార్సయిన అభ్యుదయ వాది అని పేదల పక్షాన ఖచ్చితంగా నిలబడే సాహసి అన్న కార్పొరేటర్ నవజీవన్. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలేవి నెటీకీ నెరవేరలేదని అన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని కార్పొరేటర్ ప్రచారం



**ఉప్పల్, మే 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి రజిత రెడ్డి పేర్కొన్నారు. సునీత రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీతరెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం ఉప్పల్ డివిజన్ లోని శాంతి నగర్, న్యూ శాంతి నగర్, సత్యనగర్ న్యూ విజయపురి కాలనీ విజయ్ పుర కాలనీ సాయిరాం కాలనీ సాయిబాబా కాలనీ ,హనుమ సాయి కాలనీలో కాంగ్రెస్ గెలుపు కోసం రజిత రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దాతర్ పల్లిలో బిఆర్ఎస్ ప్రచారం



**తూప్రాన్, మే 10 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో గ్రామ నాయకులు ఆధ్వర్యంలో కరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు అశోక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి గతంలో కలెక్టర్ గా పనిచేసినాడు, చదువుకున్న వ్యక్తి ఓటు అనేది ఆయనకు వేసినట్టయితే ప్రజల మనోభావాలు తెలిసిన వ్యక్తిగా సమస్యలపై కొట్లాడి పని చేస్తాడని ఈ సందర్భంగా కితాబిచ్చారు .ఈ ప్రచారంలో తెలంగాణ ఉద్యమకారుడు కొలిచెలిమి అశోక్, బసమైన మల్లేశం, జికురి మహేష్ పుట్నాల స్వామి, పుట్నాల రాములు, చింతల అశోక్, శ్రీనివాస్ గౌడ్ మల్లేశం స్వామి నాగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి భారీ రోడ్ షో



**ఉప్పల్, మే 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, మల్లాపూర్ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందిరా నగర్ చౌరస్తాలో బసవేశ్వర మహరాజ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఉప్పల్ హెచ్ బి కాలనీ కాలనీ రాజీవ్ నగర్ లోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకి పూల మాల వేసి నివాళులర్పించారు. బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, వాడ వాడలా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఉప్పల్, హెచ్ బి కాలనీ, మల్లాపూర్, నాచారంలో పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేను స్థానికుడిని ఆశీర్వదించండి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, భూపతి అశోక్, సాయి కుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, భూలక్ష్మీ, అలివేలు, భారతి రత్నమాల లక్ష్మీ, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లో దానం గెలుపు ఖాయం



**అంబర్ పేట, మే 10 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించనున్నారని వారు పేర్కొన్నారు. శుక్రవారం తిలక్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నాయకుడు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు, టిపిసిసి కార్యదర్శి అజయ్ కుమార్, ఒబిసి సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, విజిత రెడ్డి, రాఘవేంద్రరావు, శరత్ ముదిరాజ్, గిరి, ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిఎన్. కేశవ్, గజ్జల సూర్యనారాయణ, పాత శివకుమార్, డీకే శ్రీనివాస్, గడ్డం రాజేష్, జిఎస్ దశరథ్, పులి రాజు, కోళ్ల సుధాకర్ మాట్లాడారు. గత కొన్నేళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా దానం నాగేందర్ ప్రజలకు ఎంతో సేవా చేశారని, పేద ప్రజలను ఆయన అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. నాగేందర్ ఇంటి పేరులోనే దానం ఉందని, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా ఆయనను కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఏ గడపకు వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని చెబుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారటీ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్, అంబర్ పేట అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, గెలిపించిన తమకు అందుబాటులో లేని, కేంద్ర మంత్రిగా ఉండి ఒక్క ఉద్యోగం కూడా ఇప్పించలేని బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ప్రజలు అంటున్నారని తెలిపారు. అలాగే అంబర్ పేట ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ను గుర్తుపట్టే పరిస్థితి లేదన్నారు. అనివర్గాల ప్రజల అండదండలతో జూన్ 3న కాంగ్రెస్ అభ్యర్థి దానం విజయం సాధిస్తారని, ఆరోజు గాంధీభవన్ లో సంబురాలు జరుపుకుంటామన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపించాలని సిపిఎం విజ్ఞప్తి




**శేరిలింగంపల్లి, మే 10 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు సీపీఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్,జోన్ కమిటి సభ్యులు వి.మాణిక్యం,కొంగరి కృష్ణ,ఎస్.రవి,కె.కృష్ణారెడ్డి,బి. వరుణ్ కలిసి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోని బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వీరోచితంగా పోరాడారని,ఆ పోరాటంలో వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని అధిక ధరలతో ప్రజలంతా అసంతృప్తితో రగిలిపోతున్నారని తెలిపారు. నోట్ల రద్దు సమయంలో,కరోనా సమయంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.మరో పక్క దేశ సంపద, వనరులు మొత్తం అంబాని,అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు దార పోశారని అన్నారు.రైతులకు రుణ మాఫీ చెయ్యకుండా కార్పొరేట్ కంపెనీలకు అన్న అప్పులు మాఫీ చేశారన్నారు. ప్రజల ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని విమర్శించారు.కానీ దేశ ప్రజలు బీజేపీ కుట్రలను అర్థం చేసుకుని ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారం కోల్పోయి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి బ్రాహ్మణ ఆర్య వైశ్యుల మద్దతు



## సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానంను గెలిపించాలని విజ్ఞప్తి

**అంబర్ పేట, మే 10 (నిఘా న్యూస్):** బ్రాహ్మణులు, ఆర్యవైశ్య కులస్తుల అభివృద్ధి,సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఐక్యవేదిక సంపూర్ణ మద్దతును ప్రకటించింది. శుక్రవారం అంబర్ పేట బతుకమ్మ కుంటలోని ఓ హోటల్లో బ్రాహ్మణ, ఆర్యవైశ్య ఐక్యవేదిక నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తా, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షుడు పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, ఐక్య వేదిక కన్వీనర్లు బొమ్మిడి శ్రవణ్ కుమార్ గుప్తా, కాంతారావు బసవరాజు, సిహెచ్ మురళీకృష్ణ, శ్రీ భూషణ్ గుప్తా, సభ్యులు విశ్వేశ్వరరావు, మిలంది, విజయ్ భరద్వాజ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి బ్రాహ్మణులు ఆర్యవైశ్యులకు పార్టీలో దవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తుందన్నారు. దివంగత పీవీ నరసింహారావును ముఖ్యమంత్రిగా,ప్రధాన మంత్రిగా కొణిజేటి రోశయ్యను ముఖ్యమంత్రిగా గవర్నర్ గా శ్రీపాదరావును స్పీకర్ గా చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ ఆర్యవైశ్యలకు సంబంధించిన దేవాలయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి విముక్తి కల్పించిందని ధూప, దీప, నైవేద్యాల కోసం నిధులు కేటాయించిందన్నారు. ధర్మాన్ని న్యాయాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీకే బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు మద్దతు పలికి లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బిజెపి సర్కార్, గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణులు ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం చేశాయన్నారు. రాముడి పేరు చెప్పి బ్రాహ్మణులు,ఆర్యవైశ్యులను మచ్చిక చేసుకుని వారి ఓట్లతో గెలిచిన సికింద్రాబాద్ నుంచి గెలిచిన కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి అయిన తర్వాత వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. ఈ సారి ఎన్నికల్లో కిషన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. సికింద్రాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి నియోజకవర్గం లోని ఏ కులానికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ డిపి రెడ్డి, మహిళా నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని వినాయక్ నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

*–బాగ్ అంబర్ పేట్, మే 10 (నిఘా న్యూస్):*

## ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసిన బిజెపి



**చిలుకా నగర్, మే 10 (నిఘా న్యూస్):** మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చిలుకానగర్ డివిజన్ లో బిజెపి సీనియర్ నాయకులు, బూత్ కోఆర్డినేటర్ కె.భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు.368,370 బూత్ ల పరిధిలో బూత్ అధ్యక్షులు అజయ్ కుమార్, బిజెపి నాయకులు శ్రీనివాస్ కిషోర్ మనీష్ రాహుల్ అపర్ణ శ్రీకాంత్ తదితరులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్ షిప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, బూత్ కోఆర్డినేటర్ కె.భరత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రజల్లో ఉండే మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. తాము ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నప్పుడు మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని మల్కాజిగిరిలో రాజేందర్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## రామంతపూర్ లో బీఆర్ఎస్ ప్రచారం



**రామంతపూర్, మే 10 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ లొని ఉస్మాన్ బిన్ ఆఫ్వాన్ మజీద్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో మైనారిటీలు అందరు కలిసి కట్టుగా కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ముస్తాక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో ముస్లిం మైనారిటీలను ఏ నాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసీఆర్ పాలనలో మైనారిటీలకు షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారని పేర్కొన్నారు. ఉప్పల్, అంబర్పేట్, కాప్రా ఎల్ బి నగర్ లో ముస్లింలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించి ముస్లింల అతి పెద్ద సమస్యను తీర్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాని దేనని వెల్లడించారు. కార్యక్రమంలో రామంతపూర్ ముస్లిం నాయకులు ఎండి ముస్తాక్ ఎండి జంగిర్ భాయ్ శ్రీకాంత్ గౌడ్ అశ్వక్ ఖాజా, బాషు, సిద్ధిక్ రబ్బానీ, రిజవాన్ శబ్బు, ఆరిఫ్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి విలువైన ఆభరణాలు జప్తు




**సైదాబాద్, మే 10 (నిఘా న్యూస్):** ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.08 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, వజ్రాలను మలక్ పేట పోలీసులు జప్తు చేశారు. సైదాబాద్ డివిజన్ ఆస్మాన్ ఘడ్ నుంచి మలక్ పేట్ టీవీ టవర్ మార్గంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై జయంత్ నేతృత్వంలో వాహన తనిఖీ చేపట్టారు. మలబార్ గోల్డ్ సంస్థకు చెందిన వాహనాన్ని తనిఖీ చేయగా, అనుమతి తీసుకోకుండా నగలు తరలిస్తున్న విషయం బట్టబయలైంది. నగలు స్వాధీనం చేసుకున్నారు.

## కేటీఆర్ పై దాడిని ఖండించిన బిఆర్ఎస్



**భైంసా, మే 10 (నిఘా న్యూస్):** పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి వచ్చిన కేటీఆర్ పై జరిగిన దాడిని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం నియోజకవర్గ సమన్వయ కర్తలు రమాదేవి, కిరణ్ కుమార్, శ్యాంసుంసర్, విలాస్ గాదెవార్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రశాంతంగా జరిగాయని అన్నారు.



చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.జన్మదిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సభ్యులు పాల్గొని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*–చిలుకా నగర్, మే 10 (నిఘా న్యూస్):*

## టిడిపిలో చేరిన వల్లివేడు నేతలు

### సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన పులివర్తి నాని



**చంద్రగిరి, మే 10 (నిఘా న్యూస్):** పాకాల మండలం వల్లివేడు పంచాయితీ వైసీపీకి కంచుకోట ఆ పార్టీలో నుంచి టిడిపి పార్టీలో చేరారు.శుక్రవారం తిరుపతి రూరల్ మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో వల్లివేడుకు చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.కొత్తగా చేరుతున్న వారితో పార్టీకి బలం చేకూరుతుందని పులివర్తి నాని అన్నారు.ఏళ్లు తరబడి అభివృద్ధికి నోచుకోని వల్లివేడును కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.కుటుంబ సభ్యుడుగా అండగా ఉంటానని వారికి పులివర్తి నాని భరోసా ఇచ్చారు.ఈసారి ఖచ్చితంగా వల్లివేడు పంచాయితీలో తెలుగుదేశం పార్టీ తరపున మెజార్టీ తీసుకువస్తామని పార్టీలో కొత్తగా చేరిన వారు ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో వి.సతీష్ రెడ్డి,కె.శ్రీధర్ రెడ్డి,కె.మహేష్ రెడ్డి,వి.పురుషోత్తం రెడ్డి, కె.శివా రెడ్డి సి.డిల్లి ప్రసాద్ రెడ్డి, యస్.జయప్రకాష్, యస్.మోహన్, పి.కిరణ్ కుమార్,టి.ప్రకాష్ బాబు, టి.జిత్తు, టి.హరిబాబు, ఎ.జ్యోతీష్, జి.రెడ్డి ప్రసాద్,ఎ.సాయి,ఎ.కృష్ణమూర్తి, పి.అఖిల్ బాబు,చంద్రగిరివారిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన రఘునాద్, పెద్దబ్బ,సి.అమర్నాథ్ రెడ్డి,సి.ఢిల్లీ ప్రసాద్ రెడ్డి,నాయకులు చేరారు.

## కాంగ్రెస్తోనే మైనార్టీల సంక్షేమం

### రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫీక్



**రామంతపూర్, మే 10 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో రామంతపూర్ మెయిన్ రోడ్డు మస్జీద్ ఈ కుతుషాయి దగ్గర ముస్లిం సోదరులను కాంగ్రెస్ కి ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి నిలుస్తూ వస్తుందన్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామంతపూర్ ఎలక్షన్ ఇంచార్జ్ జనంపల్లి జనం పల్లి వెంకటేశ్వర రెడ్డి, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్, మొహమ్మద్ జిల్లు, మొహమ్మద్ షకీల్, మొహమ్మద్ నయీమ్, మొహమ్మద్ అజీస్ ఖాన్, మొహమ్మద్ రాజి, మొహమ్మద్ మతిన్, మొహమ్మద్ బాబా, మొహమ్మద్, నజీర్ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి జహాంగిర్ ను గెలిపించాలి

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నరసింహారావు



**అబ్దుల్లాపూర్ మెట్, మే 10 (నిఘా న్యూస్):** భువనగిరి నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను గెలిపించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు డిజి నరసింహారావు శుక్రవారం మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం తోపాటు, ఉపాధి కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజి నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో మహిళలు, దళితులు, మైనార్టీల మీద దాడులు పెరిగాయని,తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చివేస్తారని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని అన్నారు. కార్మిక చట్టాలను , రైతు చట్టాల్ని కార్పొరేటు సంస్థలైన అంబానికి, ఆదానికి కట్టబెట్టడం కోసం పెద్ద కుట్ర జరుగుతుందని ఆరోపించారు. అందువల్ల తిరిగి బిజెపి అధికారంలోకి రాకుండా ప్రజలందరూ ఆలోచించాలని చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోలేని ప్రజా వ్యతిరేక మోడీనీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మండల కమిటీ సభ్యులు వరకాల ముత్యాలు గుండె శివ కుమార్ కావలి జంగయ్య ఎరకల కృష్ణ గౌడ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీని గెలిపించు కుందాం

చామల గెలుపు కోసం భువనగిరిలో బర్రె జహంగీర్ ఇంటింటి ప్రచారం

**భువనగిరి, మే 10 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీని గెలిపించుకుంటే నియోజవర్గాన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవచ్చు. కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ శుక్రవారం భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహిళ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజలకు చేసిన మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీ ని గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,



ప్రమీల మహిళ సేవాదళ్ రాష్ట్ర నాయకురాలు, కాల్య స్వాతి,హీరేకార్ శ్రీనివాస్,సిరిపంగ నాగరాజు,ఉడత రమేష్,కుర్మ సుధాకర్,కూర శివ, బత్తుల బాబు,ఉట్కూరి భరత్ గౌడ్,ఎండి ఇఫ్తాకర్, గోపే శివ,సిరిపంగ ఆంజనేయులు తదితరులు ప్రచారం నిర్వహించారు.

# దేశంలో కాంగ్రెస్ కు ఆదరణ పెరిగింది

**పెబ్బేరు, మే 10 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంది. నాగర్ కర్నూల్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేసిన హామీలు వివరిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషిగా నేతలందరూ కలిసి కట్టుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని, తప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉపాధి కూలీలకు ప్రతీ రోజు నాలుగు వందలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య నాయకులు సాయిరెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,కోటిష్వర్ రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ పెద్దింటి రామకోటి,ఎస్సి సెల్ కార్యదర్శి దారపోగు వెంకటేష్,బెరికే లక్ష్మణ్ ఆటో బాలస్వామి కటికల



ఎల్లస్వామి,బీసన్న,పిట్ట మన్యం,పిట్ట నాగేంద్రం,పిట్ట రాములు దాది రాములు,దాది శేఖర్,గొల్ల రాముడు,పెద్దింటి రాజ్ కుమార్ కావలి పెంటయ్య సింగినేపల్లి మన్యం పెద్దింటి సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులను నిండా ముంచి.. కాంట్రాక్టర్ల జేబులు నింపిన వైసిపి




- పోలవరం హామీలపై మడమ తిప్పిన ముఖ్యమంత్రి జగన్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**చింతూరు, మే 10 (నిఘా న్యూస్):** పోలవరం నిర్వాసితులను నిండా ముంచి కాంట్రాక్టర్ల జేబులు నింపిన బిజెపి తెలుగుదేశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాలైన వెలేరుపాడు ముక్కునూరు తదితర పోలవరం ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఆదనంగా పరిహారం ఇప్పిస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి మాట దాటి మడిమ తిప్పారు అన్నారు. పోలవరం నిర్వాసితుల పరిహారం విషయంలో కేంద్రంతో మాట్లాడి సాధించింది ఏమీలేదని. ప్రతి సంవత్సరం ముంపు గురవుతున్న నిర్వాసిత ప్రజానీకానికి వెళ్లి ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని విమర్శించారు. బిజెపి వైసిపి పార్టీలు డబ్బులు ఎర చూపి వందల కోట్ల రూపాయలు తెచ్చి ఓటరును మభ్యపెట్టి కొనుగోలు చేసేందుకు సిద్ధమైందని అన్నారు. ఎలక్షన్ కమిషన్ కట్టడి చేయాలని లేనిపక్షంలో అవినీతి పాలకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారం చేపట్టి ప్రజానీకాన్ని పీడిస్తారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుల పరిహారంలో కూడా బిజెపి వైసిపి టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అన్నారు. ఎన్డీఏ భాగస్వామ్యంలో పవన్ కళ్యాణ్, సెస్సుల పేరుతో డబ్బులు వసూలు చేసి లేదా బిక్షాటన చేసి అయినా సరే పనులు పూర్తి చేస్తామనడం సిగ్గుచేటు అన్నారు. గతంలో టిడిపి ఎన్నికల వాగ్దానం వైసిపి వాగ్దానాలు నీటి మూటలుగా మారాయి అన్నారు. ఆరు లక్షల ఇరవై వేల రూపాయల నుండి పది లక్షల రూపాయలకు పరిహారం ఇళ్లకు ఇస్తామని 41. 15 45.17 కాంటూర్ లో మునిగే గ్రామాలకు అదనంగా 36 గ్రామాలను చేర్చి 200 గ్రామాలు ఏడు మండలాల్లో శాస్త్రీయ పద్ధతిలో పరిహారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు నిర్వాసితులను మోసం చేశాయని అన్నారు. మాటలతో ప్రజలను నిత్యం మోసం చేస్తున్న టిడిపి వైసిపి బిజెపి పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి పేద ప్రజల కోసం బలహీన వర్గాల కోసం ఏజెన్సీ గిరిజనుల చట్టాల రక్షణ కోసం నిత్యం పోరాటాలు చేసే రంపచోడవరం నియోజకవర్గ అభ్యర్థిగా లోత రామారావు. అరకు పార్లమెంటు అభ్యర్థి పాచిపెంట అప్పల నరసలను అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, మండల కార్యదర్శి సేసం సురేష్, జిల్లా నాయకులు పల్లప వెంకట్, మల్లం సుబ్బమ్మ, మొట్టం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని ప్రోత్సహించే బిజెపిని ఓడించండి

### కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సిపిఐ బైక్ ర్యాలీ

### రచ్చ కిషన్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి

**మేడిపల్లి, మే 10 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం, బోడుప్పల్, పీర్జాదిగూడ, జంట కార్పొరేషన్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్, ఆటోలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిపిఐ పార్టీ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బోడుప్పల్ కార్పొరేషన్ ఇందిరానగర్ కాలనీ నుంచి పీర్జాదిగూడ కార్పొరేషన్ చెంగిచెర్ల చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె.లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి బాలరాజ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కే. మహాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ గత పదేళ్లు దేశాన్ని పాలించిన బిజెపి అత్యంత ప్రజా వ్యతిరేకంగానూ,



మతవిద్వేషాలను రెచ్చగొడుతూ నిరంకుశ పాలన కొనసాగించిందన్నారు. భాజపాను ఈ ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం సిపిఐ పార్టీ కార్యకర్తలు శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, ఉప్పల కొమరయ్య, జ్యోతి, నరసమ్మ, జి నాగరాజు, సోమరాజు, బొందయ్య, స్వామి, నరేష్, రఘు, సంపత్, ఖాదర్ ఆటో యూనియన్ నాయకులు మదర్, వెంకటేష్, మల్లేష్, మణిదీప్, బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, చిన్నబాబు, అరవింద్, ఆదిత్య, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

### మండల కో ఆప్షన్ అబ్దుల్ రజాక్

**తాండూరు/బషీరాబాద్, మే 10 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కో ఆప్షన్ అబ్దుల్ రజాక్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ కుమార్ యాదవ్, తాహేర్ బాండ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అవశ్యకతను అవగాహన కల్పించారు. పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. తద్వారా దేశ ప్రధాని ఎవరైనా కానీ మనం పోరాడి నిధులను మంజూరు చేయించి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరలా మోసపోవద్దని కోరారు. కావున ఈనెల 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివకుమార్, ప్రశాంత్ సెట్, సునీల్ ప్రసాద్, బాలే సాబ్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతం పెంచేందుకు కృషి: ఎమ్మెల్యే



**మలక్ పేట్, మే 10 (నిఘా న్యూస్):** సోనీ డివిజన్ పరిధిలో చంచల్ గూడా లో కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ భీమ్ అబ్దుల్లా బలాల అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని అధికారులతో తెలిపారు. ప్రజలకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## చర్లపల్లిలో కార్పొరేటర్ బొంతు ప్రచారం



**చర్లపల్లి, మే 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం గెలుపు కోసం ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ లోని శుభోదయ కాలనీ, సోనియాగాంధీ నగర్ ఫేస్ 1,ఫేస్ 2,ఫేస్ త్రీ, గాంధీనగర్, టీచర్స్ కాలనీ మారుతీ నగర్, కటింగ్ కాలనీ, రెడ్డి కాలనీ తదితర కాలనీలలో ఈ పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ పట్నం సునీత రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సువర్ణ పాలన అందిస్తున్నట్టుగా గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి సీతారాం రెడ్డి చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,గడ్డం యాదగిరి కాసుల పోచయ్య గోపాల్ యాదవ్, నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, కే వి ల్ న్ రావు వెంకటేష్ గౌడ్, ముస్తాక్, సర్ఫరాజ్, వినోద్ ముదిరాజ్,చరణ్, సాకేత్, శ్రీ శరన్ చెర్లపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ సేవతో రైతులకు సత్వర న్యాయం



**ముస్తాబాద్, మే 10 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు సమస్యలను సత్వర పరిష్కారం కోసమని రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా గురువారం రైతు సేవా కేంద్ర పార లీగల్ వాలంటీర్లకు రైతులు తమ సమస్యలను తెలిపారు.ఈ సమస్యలను మండల తహసిల్దార్,స్థానిక ఎస్సై దృష్టికి తీసుకెళ్లి సత్వరమే రైతు సమస్యలను పరిష్కారం చేస్తామని పారా లీగల్ వాలంటరీ కూర సంతోష్ పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో మొట్ట మొదటి సారిగా ఈ రైతు సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సమస్యలు వెంటనే పరిష్కారం కోసం ఈ రైతు సేవ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు



**ధర్మపురి, మే 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నర్సింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి,పైడి చింతలపల్లి మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి, రామయ్య పల్లి మాజీ సర్పంచ్ రేగుల సదన్ బాబు,మాజీ సర్పంచ్ గంధం మల్లయ్యకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వీరితోపాటు కట్ల రమేష్ గౌడ్,సురకంటి వెంకట్ రెడ్డి,సిరికొండ మహేందర్ పార్టీలోకి చేరారు.అన్ని గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురకంటి గోపాల్ రెడ్డి,బద్దం తిరుపతిరెడ్డి,గుండ శ్యాంసుందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీకి మద్దతుగా కోలన్ శంకర్ రెడ్డి ప్రచారం



**బాలాపూర్, మే 10 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ కార్పోరేషన్ లోని సుల్తాన్ పూర్, బాలాజీనగర్లలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి పాదయాత్రచేసిఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. దేశం కోసం ప్రజల అభివృద్ధి, సుస్థిరత కోసం బిజెపినే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్ నాయక్, మోహన్ నాయక్ రమేష్, మంగపతి శ్రీనునాయక్ రగుపతి ఇతరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకే పట్టం కడదాం.. జగనన్నను మళ్ళీ సీఎం చేసుకుందాం

- ఎంపీ తనూజా రాణిని ఎమ్మెల్యే ధనలక్ష్మిని గెలిపించుకుందాం
- రంబాలనాగేశ్వరరావు ఎంపిటిసి గోసు ప్రశాంత్

**ఎటపాక, మే 10 (నిఘా న్యూస్):** మండలంలోని లింగాల పల్లి,పాలమడుగు లక్ష్మీపురంలో, శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం, వారి ఉన్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం పరితపిస్తుంటారని, అటువంటి మంచి నేతను, మంచి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని అలాగే, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నాగుల పల్లి ధనలక్ష్మిని అరకు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజారాణిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాలు సీఎంగా, మరో 20 సంవత్సరాలకు పైగా ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజలకు ఏది అవసరమో తెలియదని, ఎలా పాలన చేయాలో కూడా తెలియదన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజల కష్ట నష్టాలు, వారి జీవన విధానాన్ని స్వయంగా గుర్తించారన్నారు. పేదల కష్టాలను నివారించి ఆదుకోవాలనే ఉద్దేశంతో నవ రత్నాలు పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ సమర్థవంతంగా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని వివరించారు. చంద్రబాబు అందినంతా దోచుకుని, దాచుకోవడం తప్పిస్తే పరిపాలన మాత్రం శూన్యం అన్నారు. చంద్రబాబు చెప్పేది చేయడని, భ్రాంతిలో ముంచేస్తాడన్నారు. సూపర్ సిక్స్ పేరుతో మోసపూరితమైన మేనిఫెస్టోతో మళ్ళీ మోసం చేయటానికి రెడీ జరభద్రం. నిన్ను నమ్మం బాబు నమ్మం అంటున్న ప్రజానీకం. అభివృద్ధి కావాలంటే జగనన్న అధికారంలోకి రావాలని, జగనన్నతోనే సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. చంద్రబాబు వస్తే ఇప్పుడిచ్చే పథకాలేవీ అమలు కావని, టీడీపీ నేతలు,



జన్మభూమి కమిటీలకు మాత్రమే ప్రభుత్వ లబ్ధి అందుతుంది తప్ప నిజమైన నిరుపేదకు ఏ మాత్రం అందదని స్పష్టం చేశారు. ఏ నాడైనా సింగిల్ గా టీడీపీ పోటీ చేయలేదన్నారు. ఒకసారి ఎన్టీఆర్ తోను, మరొకసారి వాజ్ పాయ్ ను పట్టుకుని, ఆ తరువాత మోదీని పట్టుకుని గద్దె నెక్కడం, అధికారం చేతికొచ్చాక సహాయం చేసిన వారిని తిట్టని తిట్టు తిట్టకుండా తిట్టడం చంద్రబాబుకు అలవాటన్నారు. గత 2019 ఎన్నికలలో ప్రధాని మోదీని ఎంతెంత మాటలన్నాడో ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. అలాగే ప్రధాని మోదీ కూడా చంద్రబాబును అవినీతికి అసలైన నిర్వచనం చంద్రబాబు అన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. మళ్ళా ఈ ఎన్నికలలో ఏమి రహస్య ఒప్పందం కుదిరిందో తెలియదు. బీజేపీ టీడీపీతో పొత్తు పెట్టుకోవడానికి గల కారణాన్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రం కాదని, నాయకుల ప్రయోజనం కోసమే ఈ పొత్తు అని వ్యాఖ్యానించారు. ప్రపంచ పటంలో గుర్తింపు పొందేలా చేయాలన్నదే తన కల అన్నారు. అభివృద్ధి ఆగకూడదని, మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే సీఎంగా జగనన్న, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎంపీ డాక్టర్ తనూజ రాణిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పర్యక కమల, తలారి కిరణ్ చందు మురళీ పుల్లయ్య, బుద్ధుల.నాగేష్,సోందే.ప్రసాద్,రాజు పాయం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న... వేతనంతో కూడిన సెలవు దినం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి, మే 10 (నిఘా న్యూస్):** ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు పరిశ్రమలకు ఎన్నికల సమయంలో వేతనంతో కూడిన సెలవు దినంగాప్రకటించారు. ప్రజలు ఉద్యోగులు పారిశ్రామిక కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



**సంగారెడ్డి, మే 10 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా బాచేపల్లి గ్రామం నిజాంపేట్ మండల్ కేంద్రం గ్రామం కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ కార్యకర్తలు బీర్ ఎస్ పార్టీ నుండి 80 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అటువంటి సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీ పథకాలు బాగున్నాయని కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా ప్రణాళిక సంఘం చైర్మన్ నగష్ శెట్కార్ సమక్షంలో బీర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నగేష్ శెట్కార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి గడపగడపకు అందజేస్తానని అలాగే పేదల సంక్షేమ పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్. బేగరి సంజీవులు పెద్ద రాములు కాంట్రాపల్లి పెద్ద సంగయ్య చెవిటి అబ్రహం సాయిలు బద్దారం రవి బద్దారం సాయిలు దావీద్ పోతరాజు లక్ష్మయ్య ఎర్రోళ్ల ప్రభాకర్ కిషన్ దావీదు అనంతి కిషన్ పీరయ్య సామెల్ రాములు సంగయ్య యటాకరి రాములు చిలపాలి శ్రీను హరిజన్ ప్రశాంత్ తదితరులు పాలుగోన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా బోయపల్లి



**అడ్డగూడూరు, మే 10 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సంఘం అధ్యక్షుడిగా బోయపల్లి కంట్లం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన బోయపల్లి కంట్లం మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు,గౌరవ అధ్యక్షులుగా బైరెడ్డి నర్సిరెడ్డి, మాదాను అంతోని ఉపాధ్యక్షులుగా బైరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శులుగా సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, గూడెపు మహేష్, కోశాధికారిగా బాలెంల రామకృష్ణ నాగులపల్లి బీరప్ప, సహాయ కార్యదర్శులుగా దాసరి బాల కృష్ణ పూజారి సైదులు గా నియమితు లయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సంఘం ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

## బీఎస్పీ నుండి బిఆర్ఎస్ లో చేరికలు



**గంభీరావుపేట, మే 10 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బీఎస్పీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గూని నర్సింలు మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్, టెస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ఆధ్వర్యంలో.బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి కొండూరి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట నర్మాల గ్రామ మజి సర్పంచ్ ఏడబోయిన రాజు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాటల సిడి ఆవిష్కరణ

### గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజా

**కూకట్ పల్లి, మే 10 (నిఘా న్యూస్):** నాపై అభిమానంతో పాట రాయించిన బచ్చు రాజాకి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశం అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజా అభ్యర్థి సునీత రెడ్డిపై పాడించిన పాటను సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కొలను హన్మంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో అభిమానం తో నా పై పాటను పాడించడం ఎంతో సంతోషంగా ఉంది ఆ పాట వింటుంటే ఉత్సాహంగా ఉంది. ప్రతి ఒక్కరు



నాపై చేపిస్తున్న ప్రేమ ఆప్యాయత అభిమాన్నాని ఎన్నడూ మరువలేనని అన్నారు. మేడ్చల్ పార్లమెంట్ అభ్యర్థి గా గెలిపించండి అందరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు చందు, సునీల్ కుమార్ కూన రాము గౌడ్, సిహెచ్ నగేష్ గౌడ్, కొండపల్లి నాగరాజు, కార్తీక్, సాయి, మని గౌడ్, అరవింద్, వెంకటేశ్వర గౌడ్, నవణీత్ కుమార్ చౌదరి, మనోజ్, శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### విసికి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్

**గోదావరి, ఖని మే 10 (నిఘా న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అనుమతులు లేని ట్రినిటీ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, దోస్తు ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని శాతవాహన యూనివర్సిటీ ఉప కులపతికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల అనుమతులు పొందడానికి ముందుగా ఒక భవనాన్ని తీసుకొని, అనుమతులు పొందిన తర్వాత వేరే భవనంలో నిబంధనలకు విరుద్ధంగా కళాశాలను కొనసాగిస్తున్నారని, డిగ్రీ కళాశాలను వేరే భవనానికి తరలించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇన్స్పెక్షన్ వచ్చే అధికారులు ముడుపులకు ఆశపడి ఆ కళాశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని, కళాశాలకు కనీస సదుపాయాలు, ఫైర్ సేఫ్టీ, అనుమతులు లేవని, కనీసం 8000 స్క్వేర్ ఫీట్స్ కూడా లేదని, అదేవిధంగా కళాశాలకు ఇరువైపులా పెట్రోల్ పంపులు ఉన్నవని, షాపింగ్ కాంప్లెక్స్ పైన మూడవ అంతస్తులో ట్రినిటీ కళాశాలను నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, భవన



తరలింపు అనుమతులు లేకుండా, నియమ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలను కొనసాగిస్తున్నారని, ఇలాంటి నియమ నిబంధనలు పాటించని కళాశాలపై, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా అనుమతులు లేని కళాశాలకు దోస్తు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఈఓ వికాస్ రాజ్

**సంగారెడ్డి, మే 10 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రశాంతంగా జరుపుటకు పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇటీవలే శాసన సభ ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని సీఈఓ ప్రస్తావిస్తూ, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలను మరింత మెరుగైన రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు



కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి తడిసిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, విద్యుత్ వసతి, తాగు నీరు, టాయిలెట్, ఫ్యాన్లు, అందుబాటులో ఉన్న చోట కూలర్లు వంటి వసతులను కల్పించాలన్నారు. పోలింగ్ కు మరికొద్ది గంటల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, విలువైన వస్తువుల పంపిణీ వంటి వాటిపై గట్టి నిఘా పెట్టాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఈసీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజా రాణి సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

### మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి

**సిరోల్, మే 10 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ బడుగు బలహీన సంక్షేమం కోసం ప్రతి హామీ నెరవేరుస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన ఆరు సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి అండగా కాంగ్రెస్



పార్టీ నిలుస్తుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మన్నెగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మడి కంటి నరసయ్య బోడ రమేష్ ఆంగోత్ హనుమంతు పోషబోయిన రమేష్ తెజావత్ ఎంకన్న బానోతు పవన్ దేవ్ సింగ్ బోడా బాబు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బండిని భారీ మెజారిటీతో గెలిపించాలి: ఎమ్మార్పీఎస్



**గంభీరావుపేట, మే 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు అందరం కలిసి స్వచ్ఛందంగా గ్రామ గ్రామాన తిరుగుతూ ఏబిసిడిల వర్గీకరణకు మోడీ ఇచ్చిన మాట కట్టుబడి ఉంటారని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తిరుగుతూ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంగలి చంద్రమౌళి ఎనగందుల బిక్షపతి దేశ్ కుమార్ కానాపురం లక్ష్మణ్ బాలరాజ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు పత్తి స్వామి రాజ్ లక్ష్మీపురం రాజు గౌడ్ గుర్రం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బృందాల తరలింపునకు వాహనాలు



**విశాఖపట్నం, మే 10 (నిఘా న్యూస్):** పోలింగ్ బృందాలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి తరలించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు ప్రారంభించింది. 11న సాయంత్రం 6గంటలకు ప్రచార ఘట్టం పరిసమాప్తం కానుంది. 12న ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ బృందాలు నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్ళనున్నాయి. ఈ మేరకు ఎనిమిది వందలకు పైగా వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో ఆర్టీసీ బస్సులు 500 కు పైగా ఉన్నాయి. కార్లు వ్యాన్లు ఇతర వాహనాలను రప్పిస్తున్నారు.

## రక్తదానం చేయండి



**పాడేరు, మే 10 (నిఘా న్యూస్):** మే 19,20, 21వ తేదీలలో అల్లూరి జిల్లా పాడేరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు మోదకొండమ్మ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. రక్త హీనతతో బాధపడుతున్న నిరుపేద గిరిజనులకు రక్తదానంతో ప్రాణదానం చేయాలని యువకులు ముందుకు రావాలని కోరారు.

## ఖనిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**గోదావరి ఖని, మే 10 (నిఘా న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గోదావరిఖని పట్టణంలో ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం సిపి ఆదేశాల మేరకు పట్టణంలో పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ గోదావరిఖని పట్టణంలోని రాజేష్ టాకీస్ నుండి అడ్డగుంటపల్లి మీదుగా రమేష్ నగర్ వరకు సాగింది. ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఈ సందర్భంగా ఎసిపి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సిఆర్పిఎఫ్ కమాండెంట్, వన్ టౌన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

సిద్దిపేట, మే 10 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి నీలం మధును గెలిపించాలని దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. మెదక్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట జిల్లా బాధ్యతలు నిర్వహిస్తున్నా కొండ సురేఖ, పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు లు శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూర్ మండలంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశానికి వెళ్తుండగా, సిద్దిపేట జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద ఆగి, గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులైన కర్ణాకర్, సాయి గౌడ్, రాజు, సంజీవ్ గౌడ్,సుభాష్, భాను,మహేష్, లక్ష్మణ్ నర్సిములు, రాకేష్ లతో పాటు మరికొంత మంది, సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు కోమ్ము విజయ్ కుమార్, సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ పెడరేషన్ అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్, ఆధ్వర్యంలో కొండ సురేఖ, నీలం మధు చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా ధరించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో నీలం మధు ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి గట్టుగా పని చేసి బారి



మెజారిటీతో గెలిపించి మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి వివరించి కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు పర్శరాములు,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శి భానుచందు,జప్తినాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్త్యాల నర్సిములు, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు కిషన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటమర్తిలో బిజేపి కార్నర్ మీటింగ్

### బూర నర్సయ్య గౌడ్ గెలువు కోసం ప్రచారం

**అడ్డగుడూర్, మే 10 (నిఘా న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత పది సంవత్సరాలు సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ నినాదాలతో కరోన విపత్కర పరిస్థితుల్లో ప్రజలతో వుండి కాపాడారని, పేదలందరికి జన్ ధన్ ఖాతాలను తెరిచి అవినీతి రహితంగా పేదవారికి అందల్సిన పథకాలు రైతులకు పెట్టుబడి సాయం నేరుగా వారికి అందేవిధంగాచర్యలు తీసుకుంటు. ప్రజల విశ్వాసాన్ని పొందారని, దేశాభివృద్ధికి అందరు తమవంతు శ్రమవారి రంగంలో పడేవిధంగా ఆత్మనిర్భర భారత్, మేడిన్ ఇండియా, కార్యక్రమాలతో ముందుకు వెళు న్నారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం, ఉపాధి, సీ సీ రోడ్లు నిర్మాణం గ్రామాల్లో అభివృద్ధి కి స్మశాన వాటికలు డంపింగ్ యార్డులు, స్వచ్ఛ భారత్, చెట్లపెంపకం నర్సరీలు రైతులకు ఎరువుల సబ్సిడీ ధాన్యం కొనుగోలు, ధరలను రెట్టింపు చేయడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేయడం, రోడ్లు,దేశ రక్షణ పటిష్టం చేయడం విదేశాంగ విధానం వల్ల మనం విశ్వగురువుగా నిలబెట్టడం ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అతిపెద్ద ఐదవ స్థాయిలో నిలబెట్టి స్థిరమైన అభివృద్ధి చెందుతుంది అని అందుకే దేశంలో మోది, భువనగిరిలో బూర నర్సయ్యని గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు ననుబోతు సైదులు ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు బీరుమల్లు, కార్యదర్శి గూడ అవిలయ్య, సీనియర్ జిల్లా నాయకులు లింగాల శ్యాం సుందర్ రెడ్డి మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి కొత్తోజు నవీన్ బూత్ అధ్యక్షులు గూడ కళమ్మ, తోట అంజయ్య, మందుల శ్రీనివాస్ ఇటికాల యాదగిరి కూతాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కవ్వగూడ మాజీ సర్పంచ్



- రామాంజపూర్ ఎంపీటీసీ క్రాంతి కుమార్
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రంజిత్ రెడ్డి

**శంషాబాద్, మే 10 (నిఘా న్యూస్):** రానురాను కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. శంషాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన బిఆర్ఎస్,పార్టీ కవ్వగూడ గ్రామ సర్పంచ్, రామంజాపూర్ ఎంపిటిసి క్రాంతి.కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండలం అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ ఎంపి రంజిత్ రెడ్డి,సమక్షంలో బిఆర్ఎస్,పార్టీ నుండి కాంగ్రెస్ గూటికి చేరారు. వీరందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రంజిత్ రెడ్డి.వార్డు సభ్యులు ప్రవీణ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు తోపాటు సుమారు 100 మంది కారు పార్టీకి గుడ్ బాయ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. రంజిత్ గెలుపుతో చేవెళ్ళ పార్లమెంట్ ను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమేష్, నర్కుడ ఎంపీటీసీ అశోక్,సలీం,రఫీక్, కవ్వగూడ గ్రామ అధ్యక్షులు కొత్త రాకేష్ రామాంజపూర్ గ్రామ అధ్యక్షులు గణేష్ మురళి,రమేష్ యాదవ్,ప్రభాకర్, శివ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## మాదిగలను బిజెపికి తాకట్టు పెట్టిన నేతలు



- బిజెపికి ఓటేసి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం మరో మణిపూర్ అవుతుంది

**మధిర, మే 10 (నిఘా న్యూస్):** సెక్యులరిజం,ప్రజాస్వామ్య పరిరక్షణకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు కోరారు.బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేసిందని మరోమారు గెలిస్తే మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ, బిజెపి కల్లబొల్లి మాటలు నమ్మి మాదిగ జాతి పెద్దన్నలు మోడీ దగ్గర కులాన్ని తాకట్టు పెట్టటం అయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తీసుకొచ్చి ఎస్సీల అభివృద్ధికి తోడ్పడిందన్నారు.అలాగే అనేక సంక్షేమ కార్యక్రమాలు దళితులకు అందించినచరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు.మాదిగ పెద్దలు మద్దతిచ్చిన బిజెపి ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ఎందుకు ఆమోదించలేకపోయింది అని ప్రశ్నించారు.కామధేను లాంటి కాంగ్రెస్ పార్టీనీ వదిలేసి మనం సింహం లాంటి బిజెపి పార్టీ జూలు పట్టుకొని ప్రయాణిస్తే అది మనకే ప్రమాదమని బిజెపికి ఓటు వేస్తే తెలంగాణ మరో మణిపూర్ అవుతుందన్నారు.మాదిగ జాతిలో ఉన్న క్రిస్టియన్లకు మోడీ ప్రభుత్వం వ్యతిరేకమని హిందుత్వం పేరుతో దళితులను దేవాలయ ప్రవేశాన్ని నిషేధించిన మనువాదాన్ని మరల తీసుకొచ్చేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని లౌకిక వాదానికి మోడీ విధానాలే వ్యతిరేకమన్నారు.మూడోసారి కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఎవరూ కూడా లౌకికవాదులనే వారే ఉండరని,రాజ్యాంగబద్ధంగా నడుస్తున్న ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్న మోడీ ప్రభుత్వం భవిష్యత్తులో రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని దీని ద్వారా దళితులతో పాటు ముస్లిం మైనారిటీ వివిధ వర్గాల ప్రజల హక్కులను హరించకపోయే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు.ఈ సమావేశంలో యర్రగుంట రమేష్,మాజీ సర్పంచ్ లు కోట రామారావు,కొంగల ప్రసాద్, కటుకూరి శ్యామలరావు, బొబ్బిల్లపాటి బాబురావు, కోట దేవిడ్, పగిడిపల్లి దేవిడ్, పుట్టా పుల్లారావు, గుడిపాటి ఆనందరావు, మేకల రమేష్, చిలకా రాజేంద్ర, గుండ్ల రత్నబాబు, వేంపాటి ప్రభాకర్, ఇర్మియా, బొల్లెపోగు సత్యానందం, ఏసుపోగు విజయ్, గట్టిగుండే రవి, గద్దల కిరణ్, రెడపంగి యేసు, దుబ్బాసి బుజ్జి, గద్దల వెంకటేశ్వర్లు, కొమ్ము జీవానందం, గద్దల యశోద, ఊటుకూరి బాలకృష్ణ, చిలకా శివ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లిన బిజెపి నేతలు కార్యకర్తలు.
*-రాజేంద్రనగర్, మే 10 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలను గెలిపించుకుందాం

### కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జి కొండూరు గాంధీ



**గంభీరావుపేట, మే 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జి కొండూరి గాంధీ బాబు పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ భవనంలో సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రానున్న రోజుల్లో అన్ని కులాలతో పాటు ముదిరాజులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పడుతుంది అన్నారు. చేతి గుర్తుపై ఓటేసి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని ముదిరాజులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కొండూరి గాంధీ బాబును ముదిరాజు సంఘ ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పాపగారి రాజు ముదిరాజు సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రాజుగా చేసిన బిఆర్ఎస్ ను గెలిపించాలి



**తూప్రాన్, మే 10 (నిఘా న్యూస్):** డోర్ టు డోర్ సందర్శించి కరపత్రాలను అందజేస్తూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచి రైతును రాజును చేసిన కేసీఆర్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామ పెద్ద రాజిరెడ్డి గడపగడపకు వెళ్లి ఓటును అర్జించారు. వెంకటరామిరెడ్డికి మద్దతుగా టిఆర్ఎస్ కార్యకర్తల కలసి జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె కృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పొంగులేటి



**ఖమ్మం, మే 10 (నిఘా న్యూస్):** ప్రమాదవశాత్తు మున్నేరు హైవే పిల్లర్ గుంతలో పడి మృతి చెందిన ముగ్గురు పిల్లల కుటుంబ సభ్యులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. నగరంలోని రామ చంద్రయ్య నగర్ లో నివాసముంటున్న వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలకు నివాళులు అర్పించారు. ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బాధపడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## అడ్డగూడూరులో పోలీసుల కవాతు

### అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు



**అడ్డగూడూరు, మే 10 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో రానున్న పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శుక్రవారం పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత పై ప్రజలకు భరోసా కల్పించడం కోసం రూట్ మార్చ్ నిర్వహించడం జరుగుతుంది.శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు మోత్కూర్ మండలాల పోలీస్ సిబ్బంది, కర్ణాటక రాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి



**తూప్రాన్, మే 10 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయం ముగుస్తున్నందున ప్రచారం ముమ్మరం చేసారు మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అర్జించారు. మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్తుపై ఆధారపడి ఉన్నదని ఓటు వేయడం ద్వారా అభివృద్ధి పనులను అందిపుచ్చు కోవచ్చని ఓటు వృధా కాకుండా ఉంటుందని దీని దృష్ట్యా ముదిరాజు నాయకుడు నీల మధుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ ప్రచారంలో రాములు, దోమలపల్లి కృష్ణ, మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేశారు.

## మోదీని కలిసిన మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్



**మేడ్చల్, మే 10 (నిఘా న్యూస్):** భారత దేశాన్ని విశ్వ నగరంగా మార్చిన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధాని మోదీని కలవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పది సంవత్సరాల నరేంద్రమోదీ పాలనలో ఒక్క అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని పెంచిన గొప్ప నాయకుడు నరేంద్రమోదీ అని శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ



**దేవరుప్పుల, మార్చి 10 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా దేవరప్పుల మండలంలోని పోలింగ్ కేంద్రాలను సీఐ మహేందర్ రెడ్డి, తో పాటు దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు రామచంద్రపురం, కోల్కొండ, చౌడూర్, రాంబోజి గూడెం, అప్పిరెడ్డిపల్లి, చిన్నమడూర్, బంజర, పెద్దమడూర్, సింగరాజుపల్లి, నిర్మాల, రామరాజుపల్లి, ధర్మగడ్డతండా, సీతారాంపురం, కడవెండి, మన్ పహాడ్, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. 32 34 35 36 దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్రాలన్ని పరిశీలించారు. అదేవిధంగా మండలం చెక్ పోస్ట్ వద్ద సీఆర్ పిఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు.

## కేసీఆర్ కు నిరసన సెగ



**సిరిసిల్ల, మే 10 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ కు నిరసన సెగ తగిలింది. కరీంనగర్ నుంచి సిరిసిల్లకు బస్సులో వెళ్తుండగా మానేరు ముంపు నిర్వాసితులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కొదురుపాక వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. రాజన్న సాక్షిగా ముప్పు గ్రామాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. దీంతో కొంతసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది.

# బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తే ఖబర్దార్

## కాంగ్రెస్ ను హెచ్చరించిన బిఆర్ఎస్ నాయకులు

**తాండూరు, మే 10 (నిఘా న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి పర్యటిస్తుంటే కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు బెదిరించడం ఎంతవరకు సమంజసం అని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు. బషీరాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ అబ్దుల్ రజాక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతయ్య మాట్లాడుతూ నిన్నటి వరకు టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ, ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరి టిఆర్ఎస్ పార్టీకే విమర్శించడం ఎంతవరకు సమంజసం అని వారు



ప్రశ్నించారు. ఈ విషయం వారి విజ్ఞతకే వదులుతున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై కానీ, వారి కుటుంబ సభ్యులపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, ఇప్పటికీ పదవులు అనుభవిస్తూ టిఆర్ఎస్ పార్టీకే విమర్శించడం సరికాదన్నారు. ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలులో తేవడం విస్మరించి, అభివృద్ధిని మరిచి, రోహిత్ రెడ్డి కుటుంబం పై బురద చల్లడం సరికాదని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతుంటే, ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇటువంటి చేష్టలు వదిలి, అభివృద్ధి పైన దృష్టి సారిస్తే, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సహకరిస్తారని, అభివృద్ధిపై దృష్టి సారించకుంటే నడిరోడ్డుపై నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాండురంగ రెడ్డి, మునీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు తాహేర్ బాండ్, మహేష్ కుమార్ యాదవ్, సునీల్ ప్రసాద్, శివకుమార్, ప్రశాంత్ సెట్, తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**వలిగొండ, మే 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ సమక్షంలో వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్,ఉప సర్పంచ్ రేపాక శ్రీనివాస్ రెడ్డి,కందుల శంకరయ్య తో పాటు 20మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ మాజీ తాజా సర్పంచ్ బొల్లు లలిత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గరిసె రవి, గుర్రం లక్ష్మారెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు అనుష పట్నాయక్ ప్రచారం



**విశాఖపట్నం, మే 10 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికలు నేపథ్యం లో భాగం గా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో విశాఖ ఎంపి బొత్స ఝాన్సి లక్ష్మి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు భారీ గెలుపు కోసం ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కే అనూష పట్నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం ఉత్తర నియోజకవర్గంలో జరిగింది. ఈ ప్రాంతం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ ప్రజలకు వివరిస్తూ, విశాఖ విజన్ కోసం ఓటర్ లకు వివరిస్తూ ఓట్ విలువ ను తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్ఠకరణ అధ్యక్షులు కే.స్.మహంతి, అఖిల భారత శిష్ఠ కరణ అధ్యక్షులు కేస్ బెనర్జీ, శిష్టకరణ డైరెక్టర్లు వాండ్రంగి అరుణకుమారి సదాశివం కృష్ణ, పార్టీ నాయకులు శివం జ్యోతి, శ్రీనివాస్ రావు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలతో.. భూమిలో సేంద్రీయ కర్భనం పెంపు



**రామడుగు, మే 10 (నిఘా న్యూస్):** రామడుగు మండలం వెదిర గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ ఆద్వర్యంలో భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ప్రాజెక్టు (బీసీఐ)లో ఆర్ ఎ పునరుత్పాదక వ్యవసాయంలో భాగంగా రైతులు రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణ, తదితర రైతుల పత్తి చేనులలో భూసార పరీక్ష నిర్వహించి నవధాన్యాలను వేశారు. ఈ సందర్భంగా బీసీఐ క్షేత్ర సహాయకురాలు కర్కాల వనిత మాట్లాడుతూ నవధాన్యాలు వేసుకోవడం వల్ల భూమిలో సేంద్రియ కార్బనం పెరుగుతుందని తెలిపారు. నవదాన్యాలలో పప్పు ధాన్యాలు ఉండడం వలన నత్రజని భూమిలో స్థిరీకరించబడటంతో పాటు భూమిలో తేమ శాతం పెరుగుతుందని, మొక్కకు కావలిసిన పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఐ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపురంగు పులుముకున్న చింతూరు మన్యం

### అడుగడుగునా జమాల్ వెంట నడిచిన జనం



**చింతూరు, మే 10 (నిఘా న్యూస్):** చింతూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం నాడు జామాల్ ఖాన్ ఆధ్వర్యములో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ చేశారు. జమాల్ ఖాన్ పిలుపు మేరకు భారీగా తరలి వచ్చిన కూటమి కార్యకర్తలతో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష దేవినీ, కమలం గుర్తుపై ఓటు వేసి ఎం పి అభ్యర్థి కొత్తపల్లి గీతను గెలిపించండి అని చింతూరు లో ఉన్న మెయిన్ రోడ్డు సెంటర్, శబరి ఒడ్డు,గొల్ల బజార్ ,బిసి కాలని ,ఓడ బజార్ ఎస్ టి కాలని లో వందలాది మంది టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలతో భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల టిడిపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు డివిఎస్ ఎన్ రమణ రెడ్డి,జనసేన మడివి రాజు కూటమి నేతలు కూటమి పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కడియం కావ్యంను గేలిపించాలి

**పాలకుర్తి, మే 10 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాకోసం ఎంతో కష్టపడ్డారో మరి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య కోసం కష్టపడి గడప గడపకు ప్రతి ఒక్క ఓటరుకు దగ్గరకు వెళ్లి చేతు గుర్తుకు ఓటేయాలని చెప్పడం జరిగింది. బిఆర్ఎస్ బిజెపి 10 ఏళ్ల పాలల్లో ఎవరికి ఏం చేసింది అన్ని వస్తువులకు ధరలు పెంచడం జరిగింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ని లక్ష మెజార్టీతో గెలిపించుకుందాం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన లక్ష్యం ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక



సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరాగని కుమార్ స్వామి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ పాలకుర్తి ఎంపిటిసి కమ్మగాని పుష్పలీల గంగు కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ పథకాలే దేశానికి ఆదర్శం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**తాండూరు, మే 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కొనియాడారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ హాజరైనారు. ఈ సభను ఉద్దేశించి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండరని వారికి ఓటేస్తే ప్రయోజనం లేదని వివరించారు. టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ప్రజల మనిషి అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రజా సంక్షేమమే వారి లక్ష్యం



కావున. ఈనెల 13వ తేదీన జరిగే ఎంపీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ కు అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ప్రజలతో కోరారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో అబద్ధాలు చెప్పి ప్రజలకు మోసం చేసిందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మోసపోవద్దని ప్రజలతో విజ్ఞప్తి చేశారు.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం




## ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే అడ్లూరి

**ధర్మపురి, మే 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పత్తిపాక న్యాయం కంపల్లి తండా గ్రామాలలో మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈనెల 13న జరుగు ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశికృష్ణ చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇటీవల రాజారంపల్లి వద్ద జరిగిన జన జాతర మహాసభలో పత్తిపాక రిజర్వాయర్ చేపడతామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని గుర్తు చేశారు. ఎలక్షన్ తర్వాత పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్,బిజెపిలకు ఓట్లు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దనీ హితవుపలికారు. మీకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ సేవ చేస్తానని అడ్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గంధం మహిపాల్, పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం నరసింహారెడ్డి, వెంకటేశ్వరరావు,బద్దం తిరుపతి రెడ్డి,కోయడ రవీందర్ గౌడ్,ఏదుల్ల అంజయ్య, పూసాల మల్లేశం,చిలుక ఎల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి శుక్రవారం పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి సర్వనాశనం అయ్యిందని, నిరుద్యోగం మాఫియా రాజ్యం మితిమీదిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొర్ర విజయ రాణి, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్ల మణి, డి. కుమారి డి. వరలక్ష్మి వై. లక్ష్మి కేశవ, మధు తదితరులు అభ్యర్థి వెంట ప్రచారం నిర్వహించారు.

*-పాడేరు. మే 10 (నిఘా న్యూస్):*





## సురక్ష సేవా సంఘం చేయూత



**అబ్దుల్లాపూర్ మెట్, మే 10 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు కి చెందిన షేక్ పర్వేజ్(40), నిరుపేద కుటుంబం అతనికి భార్య ఇద్దరు కుమారులు. పొట్ట కూటి కోసం అబ్దుల్లాపూర్ మెట్టు లోని హనుమాన్ దాభా వద్ద చిన్న పంచర్ దుకాణం పెట్టుకుని జీవనం వెళ్లదీస్తూ ఉంటాడు. మంగళవారం రాత్రి 10 గంటలకు దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాద వశాత్తు విద్యుత్ వైర్ల ద్వారా షాక్ కి గురై అక్కడే మరణించాడు. ఇంటి యజమాని మరణించడంతో భార్య , ఇద్దరు పిల్లలు దిక్కు తోచని స్థితిలో రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న సురక్ష సంగం ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలబడాలని సంఘ సభ్యుల నుండి విరాళాలు సేకరించి తక్షణ సహాయం కింద రూ. 9 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, సంయుక్త కార్యదర్శి ఎండి రషీద్,సంఘు సభ్యులు ఎండి నజీర్, శ్రీశైలం గౌడ్, అక్రం, యాకుబ్, కలీల్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

### అధికారుల బెదిరింపులే కారణమని ఆందోళన

**హైదరాబాద్,మే10(నిఘా న్యూస్):** తెలంగాణసెక్రటేరియట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ అనుమానాస్పద మరణం నేపథ్యంలో మిగతా ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎస్ శాంతి కుమారిని కలిసి న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఉద్యోగులు కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన సీఎస్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే అసలు రాహుల్ ఎలా మృతి చెందాడని తెలియాల్సి ఉంది. మే 7ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ రాణి కుమిదిని పేషీలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ మధ్యాహ్నం 12గంటలకు అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే గమనించిన తోటి సిబ్బంది అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆయనను సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆ క్రమంలోనే డబ్బులు ఎక్కువ అవుతాయనే ఉద్దేశంతో రాహుల్‌ని నిమ్స్(నితిపబ) ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. దీంతో రాహుల్(33)కు గుండె శస్త్ర చికిత్స ఆపరేషన్‌తోపాటు దయాలసిస్ చేయగా ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ 48 గంటల అబ్జర్వేషన్ తర్వాత గత రాత్రి 9 గంటలకు మరణించారు. ఈ నేపథ్యంలో రాణి కుమిదిని రాహుల్‌ను సీరియస్ గా మందలించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఆయన మృతి నేపథ్యంలో అతని కుటుంబానికి న్యాయం చేయాలని తోటి సిబ్బంది సీఎస్‌ను కోరారు. హైదరాబాద్ పురాణ పుల్‌కు చెందిన రాహుల్ గత 11 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దుష్ప్రచారం

### రిజర్వేషన్ల రద్దుపై రాద్ధాంతం
### బిజెపి నేతలు చింతల రాంచంద్రారెడ్డి, కృష్ణాయాదవ్‌లు

**హైదరాబాద్, మే10(నిఘా న్యూస్):** ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీమంత్రి కృష్ణాయాదవ్‌లు ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని దీనిని ఎస్సీ, ఎస్టీ, బీసీలు గ్రహించి ప్రతిపక్ష పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటిని మాత్రమే రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించిందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆరోపణలపై లీగల్ నోటీసులు జారీ చేశామని పరువు నష్టం దావా కూడా వేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. ఎన్. గౌతమ్‌రావు, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, బీజేపీ నేతలు వేముల అశోక్‌కుమార్, అమర్‌నాథ్, రచనారెడ్డి, ఎంవీ సుభాష్, రాజశేఖర్‌రెడ్డి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మంత్రి పదవి ఆఫర్ చేసినా వెళ్లలే

### ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే10(నిఘా న్యూస్):** కాంగ్రెస్ మంత్రి పదవి ఆఫర్ చేసినా వెళ్లలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాట్ కామెంట్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్ కాబోతోందన్నారు. వర్ధన్నపేటకు మళ్లీ నేనే వస్తా అంటూ ధీమా వ్యక్తం చేశారు. వర్ధన్నపేట దయన్న అడ్డా%ా% ఇకపై ఇక్కడే ఉంటా అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు వందకోట్ల రూపాయల ఆఫర్ చేశారన్నారు. అయినా నేను పార్టీ మారలేదన్నారు. మంత్రి పదవి ఇస్తానన్నా కాంగ్రెస్ లోకి వెళ్లలేదన్నారు. చేసేది లేక నా వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎస్సీలకు రిజర్వర్డ్ చేశారన్నారు. మొన్నటి ఎన్నికల్లో నా ప్రత్యర్థి ఎడ్వడంతో సెంటిమెంట్ తో ఆమెను గెలిపించారన్నారు. అధికారంలో లేకపోయినా కార్యకర్తలను కాపాడుకున్న అన్నారు. ఇప్పుడు కూడా కార్యకర్తలపై ఈగవాలితే ఊరుకోనని తెలిపారు.

# జగన్ రెడ్డిని కుటుంబ సభ్యులే ఓడిస్తున్నారు

## అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్



**ఎటపాక, మే 10 (నిఘా న్యూస్):** ప్రజలందరూ అభివృద్ధినే కాంక్షించడంతో ప్రజా క్షేత్రంలో జగన్ మోహన్ రెడ్డికి ఓటమి తప్పదని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కానూరి బులెబ్బాయి అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా గౌరీదేవిపేట గ్రామంలో కూటమి అభ్యర్థులైన అరకు బీజేపీ ఎంపి కొత్తపల్లి గీత, రంప చోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయానికి కాంక్షిస్తూ తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కానూరి బుల్లెబాయి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, కానూరి బుల్లెబాయి మాట్లాడుతూ సొంత కుటుంబానికే న్యాయం చేయలేని వ్యక్తి,రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఉద్దేశించి వారు వ్యాఖ్యానించారు. సొంత బాబాయి హత్యకు గురై ఐదు సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటి వరకు దోషులు ఎవరో కూడా తేల్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయలక్ష్మి కుమారుడు వైఖరి నచ్చక అమెరికా వెళ్లిపోయారన్నారు. మరోవైపు రక్తం పంచుకు పుట్టిన సోదరి షర్మిల ఏకంగా వేరే పార్టీలోకి వెళ్లి తన అన్న వైఖరిని ఎండ గడుతున్నారన్నారు. ఇక సొంత చిన్నాన్న (వైయస్ వివేకానంద కుమార్తె) కుమార్తె సునీత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిని అసహ్యించుకుంటున్నారన్నారు. మొత్తంగా చెప్పాలంటే జగన్ కుటుంబ సభ్యులే అతనికి ఓటు వేయుద్దని చెప్తున్నారని వారు ప్రస్తావించారు. ఇక వైయస్ జగన్మోహన్ రెడ్డి పోటీ చేస్తున్న పులివెందులలో ఓటమి తప్పదన్నారు.

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ఓటర్లలోనే మార్పు వచ్చినప్పుడు.రాష్ట్రంలో మిగిలిన 175 నియోజకవర్గాలలో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. తమ ఓటమి తప్పదని తెలిసి కూడా వైసీపీ ఎమ్మెల్యేలు మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు.

మాట తప్పి మడమ తిప్పిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో 22 మంది ఎంపీలను గెలుచుకున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేక పోయారన్నారు. పోలవరం పూర్తి చేస్తానని, సుజల స్రవంతిని పూర్తి చేస్తానని ప్రజలకు మాయ మాటలు చెప్పారన్నారు. ఒక రాజధానికే దిక్కులేని పరిస్థితులలో మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్టారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు.రాబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓటమి పాలు అయిన తర్వాత ఇక జైలు జీవితం గడపక తప్పని పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. సైకో లాంటి జగన్ ముఖ్యమంత్రి కావాలో ప్రజలకు సంక్షేమాన్ని పంచే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రజలు బానిసలుగా మారుతారని. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోలపల్లి అప్పల స్వామి గోలపల్లి కిరణ్ కుమార్, అమరావరపు రాము, బుడగం హరినాథ్, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలవల శివకనక రాజు, గడ్డం నాగరాజు, ఎన్నం శ్రీను ఆకుల పుల్లారావు, కొత్తపల్లి నాగరాజు, పలుపు లేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో రేవంత్ ప్రచారం



**నారాయణపేట, మే 10 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మక్తల్ నియోజకవర్గంలోని నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్లు సభకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి బాల్ కిష్టారెడ్డి గోపాల్ రెడ్డి ప్రకాష్ రెడ్డి విగ్నేశ్వర్ రెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### చందనోత్సవం సందర్భంగా...

## పట్టు వస్త్రాలు సమర్పించిన అశోక గజపతి



**విశాఖపట్నం, మే 10, (నిఘా న్యూస్):** చందనోత్సవంలో భాగంగా లక్ష్మీ నరసింహ స్వామి వారిని తొలి దర్శనం చేసుకొని పట్టు వస్త్రాలు, చందనం సమర్పించిన అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, స్వామి వారిని దర్శించుకున్న స్వరూపానందేంద్ర స్వామి,స్వాత్మా నందేంద్ర స్వామి వారికి స్వాగతం పలికిన దేవాదాయ శాఖ కమిషనర్ రామ సత్యనారాయణ,సింహాచలం దేవస్థానం ఈవో శ్రీనివాస మూర్తి.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**గంభీరావుపేట, మే 10 (నిఘా న్యూస్):** ఈనెల13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో శుక్రవారం ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగడానికి బంధనలు పాటించాలని తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున పోలింగ్ పోలింగ్ స్టేషన్ల సమీపంలో ప్రజలు ఎవరు గుమి కూడకూడదన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు అనవసరంగా పోలింగ్ స్టేషన్ల వద్ద తిరుగుతూ కనిపిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పోలింగ్ స్టేషన్ కి100మీటర్ల పరిధిలో ఎవరు కూడా గుమి కూడకూడదు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తీసుకపోకూడదు. అభ్యర్థులు 200 మీటర్ల వరకు మాత్రమే వాహనాలు తీసుకపోవచ్చు.సోషల్ మీడియా వేదికగా విద్వేషాపూరిత, రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. రేపటి నుండి సైలెంట్ పీరియడ్ మొదలవుతుంది కావున రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

## భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో ధ్వజా రోహణం





వరంగల్, మే 10 (నిఘా న్యూస్): శ్రీ భద్రకాళీ దేవస్థానంలో పది రోజులపాటు వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగగా శుక్రవారం మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా ధ్వజారోహణం జరిగింది. ధ్వజారోహణానికి ముందుగా చతుస్తానర్చన నిర్వహించిన అనంతరం భేరీ పూజ జరిపి భేరితాడనం దేవత ఆహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమారిగా అలంకరించి వృషభ వాహనం మీద సాయంకాలం అమ్మవారిని మృగ వాహనిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వత రాజకు మారిగా సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మ శ్రద్ధ కలుగుతుంది. వృషభ వాహనంపై మరియు మృగ వాహనంపై సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ధి కలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. మరియు కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడు. ఈరోజు కార్యక్రమాలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈరోజు కార్యక్రమాలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె అశోక్ వరంగల్ మహానగర అధ్యక్షులు భయ్య స్వామి ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ మత్స్యశాఖ అధ్యక్షులు సోమయ్య జడ్పిటిసి పిట్టల శ్రీలత వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మొగిలి జనగామ అధ్యక్షులు నీలం గట్టయ్య హనుమకొండ అధ్యక్షులు బండి సారంగపాణి భూపాలపల్లి మహిళా అధ్యక్షురాలు పుష్పలత మాజీ కార్పొరేటర్ కేశబోయిన అరుణాశ్రవణ్ ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి శ్రీ సాదిని సుధాకర్ పులి మధుసూదన్ ప్రభాకర్ పొన్నబోయిన మాధవి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవలు జరిపిన పిమ్మట అమ్మవారి ఎదుర్కోలు. శుక్రవారం అక్షయ తృతీయ కూడా కావటంతో దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి మహారాజ పోషకులు శ్రీ కట్కూరి కమలాకర్ రెడ్డి దంపతులు 1,10,116/- రూపాయలు విరాళం అందజేశారు.

## కేటీఆర్ వాహనంపై దాడి

### పోలీసుల అదుపులో 23 మంది

### ఎలాంటి ఫేక్ రూమర్స్ నమ్మొద్దు

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**బైంసా, మే 10 (నిఘా న్యూస్):** బైంసా లాంటి సున్నితమైన ప్రాంతంలో రెచ్చగొట్టే ఎలాంటి అసత్య ప్రచారాలు నమ్మొద్దని, గొడవలకు పోవద్దని పూర్తి పటిష్ట పోలీసు బందోబస్తులో శాంతియుతంగా బైంసా ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ గురువారం సాయంత్రం కేటీఆర్ కార్నర్ మీటింగ్ లో హనుమాన్ భక్తుల ఆందోళన, కేటీఆర్ వాహనంపై దాడి కేసులో 23మందిని అరెస్టుచేసి అదుపులోకి తీసుకున్నామని ప్రస్తుతానికి నలుగురిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ఎవరైనా ఉద్రిక్త వాతావరణానికి పాల్పడిన కఠిన చర్యలు తప్పవని, ప్రజలు రూమర్స్ నమ్మక సంయమనం పాటించాలన్నారు. అయితే బీజీపీ శ్రేణులు మాత్రం ఇది అక్రమ అరెస్టులనీ వాపోతున్నారని తెలిపారు. అరెస్ట్ అయిన వాళ్లలో హనుమాన్ దీక్ష స్వాములు కూడా వున్నారని వెల్లడించారు.

## సిపిఐ నాయకులు బందెల నర్సయ్య మృతి

### బందెలకు కన్నీటి వీడ్కోలు పలికిన సిపిఐ శ్రేణులు





**ఖమ్మం/చుంచుపల్లి, మే 10(నిఘా న్యూస్):** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య (64) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాద్ లోని ఓ ప్రైవేటీ ఆస్పత్రిలో మృతి చెందారు. మృతదేహాన్ని అయన స్వగృహం చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ ఏరియాకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, సిపిఐ,అనుబంధ ప్రజా సంఘాల నాయకులు బందెల మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో పార్టీ విస్తరణకు యెనలేని కృషిచేశారని, సింగరేణి వర్కర్స్ యూనియన్ నాయకుడిగా ప్రజా నాయకుడిగా దళిత సంఘం నాయకుడిగా భాద్యతలు నిర్వహిస్తూ సేవకే అంకితమయ్యాడని అన్నారు. ప్రజా, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కురి చేశాడని అన్నారు. నాలుగు దశాబ్దాలపాటు ఉద్యమ సహచరుడిగా కొనసాగిన నర్సయ్య మృతి బాధాకరమన్నారు.అయన లేనిలోటు తీర్చలేనిదని, అమరుడి ఆశయాల సాధనకు కమ్యూనిస్ట్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నర్సయ్య మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు బందెలకు కన్నీటి వీడ్కోలు పలికారు.నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, రంగయ్య, సలీం, నరాటి ప్రసాద్, పుల్లారెడ్డి, సారయ్య, బ్రహ్మాం, వాసిరెడ్డి మురళి,దమ్మాలపాటి శేషయ్య, గనిగళ్ల వీరాస్వామి, దమ్మాల పాటి శేషయ్య, వంగ వెంకట్, జి.వీరాస్వామి, కంచర్ల జమలయ్య, పూర్ణచందర్ రావు, సాయిబాబు, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కె.రత్నకుమారి, గెడ్డాడు నగేష్, భూక్యా దస్రు, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు వున్నారు.

## విశ్వ శ్రేయస్సును కోరుకునేదే సనాతనం

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి



**నందికొట్కూరు, మే 10 (నిఘా న్యూస్):** సనాతనమంటే ఎల్లప్పుడూ ఉండేది, శాశ్వతమైనదని శాశ్వతత్వాన్ని కలిగిఉన్న సనాతన ధర్మం విశ్వశ్రేయస్సును కోరుకుంటుందని, అందుకే ఈ ధర్మాన్ని విశ్వశించేవారంతా ప్రతిరోజూ తాను నమ్ముకున్న దైవం ముందు అందరూ సుఖంగా ఉండాలని, రోగరహితులై ఆరోగ్యంగా ఉండాలని, అందురూ మంచినే చూడాలని, ఎవ్వరూ దుఃఖం పొంద కూడదనే ఏకైక లక్ష్యంతో యజ్ఞాది క్రతువులు నిర్వహిస్తూ ఉంటారని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, కొణిదేల గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి, సర్పంచ్ నవీన్, భక్త కమిటి చిట్టెన్న, మిద్దె బాలీశ్వరుడు, డి రాజు, బండి మద్దిలేటి, మధుసూదన్, శ్రీను, టి.వెంకటేశ్వర్లు, చిన్న రాముడు, రామలింగేశ్వరుడు, నారాయణ, రుక్మిణమ్మ, లక్ష్మన్న, లక్ష్మీదేవి, బత్తుల ఎల్లమ్మ, సరోజమ్మ, మల్లమ్మ, జ్యోతి, ధర్మ ప్రచారకులు చదుర్ల వెంకటరమణ, చెంచు రామ్మోహన్ రావుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మీటింగ్ కు వచ్చి వెళ్తున్న ఆటోకు ప్రమాదం

### కాంగ్రెస్ కార్యకర్త జంగిలి బక్కయ్య మృతి, పలువురికి గాయాలు



**ధర్మపురి, మే 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మీటింగుకు గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన జంగిలి బక్కయ్య, అందే తులమ్మ, బింగి మల్లమ్మ మరికొందరు కార్యకర్తలు ఆటోలు వచ్చి మీటింగుకు హాజరై తిరిగి గోపాల్ రావుపేటకు వెళుతున్న క్రమంలో ధర్మారంలోని మణికంఠ పాఠశాల రహదారి వద్ద ఆటో అతివేగంగా అజాగ్రత్తగా డ్రైవర్ పోతు లచ్చయ్య నడపడంతో అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ఉన్నవారికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణించిన జంగిలీ బక్కయ్య అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని భార్య జంగిలి నరసక్క ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ లచ్చయ్యపై ఎస్సై టి.సత్యనారాయణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బిజెపి,కాంగ్రెస్ అభ్యర్థులు వ్యాపారవేత్తలు

- ఎంపీగా గెలిస్తే వారి వ్యాపారాలు అభివృద్ధి చేసుకుంటారు
- మాజీ కౌన్సిలర్ దండు గణేష్



**బాలాపూర్, మే10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీ కౌన్సిలర్ దండు గణేష్ అన్నారు. శుక్రవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్లో ఇంటింటికి వెళ్లి చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందనీ, చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రెండు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చకుండా, అమలు చేయకుండా చేశామని ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలక్షన్ వస్తేనే ప్రజల్లో కనిపిస్తారని ఆ తర్వాత కనిపించరని, బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంటుకు నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని, రాముడి పేరు చెప్పి రాజకీయా లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని కలవాలంటే అపాయింట్మెంట్ ఉంటేనే కలవాలని, ఓటింగ్ కాగానే అందుబాటులో ఉండరని, తర్వాత ఎవరికి అపాయింట్మెంట్ ఇవ్వరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిజెపి పార్టీ అభ్యర్థి ఇద్దరూ వ్యాపారవేత్తలని ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజల గురించి పోరాడే సమయం వారికి లేదని అన్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలతో ఒక బీసీ బిడ్డ తలపడుతున్నాడని ప్రజలు ఆశీర్వదించి తెలంగాణ గళం విప్పేందుకు పార్లమెంట్ కు పంపాలని ఆయన కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com